

కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం ఇస్తున్న ఆర్డీఓ శ్రీనివాసులు

# కడప-అన్నమయ్య వార్త

సోమవారం 15 సెప్టెంబర్ 2025

## అంగరంగ వైభవంగా పోలేరమ్మ
# త్రిశూల ప్రతిష్ట మహోత్సవం



వివరాలు 4వ పేజిలో

రాజంపేట ఆర్టీసీ పెట్రోల్ బంకులో 63 లక్షలు స్వాహాకు

# బాధ్యులెవరు?

- కాంట్రాక్టరా ? అధికారులా?
- స్వాహా చేసిన వారిలో 29 మంది విద్యార్థులు
- సొంత ఫోన్ పే స్కానర్ తో దుర్వినియోగం
- 8 నెలలుగా స్వాహా పర్వం
- ఆర్టీసీ పెట్రోల్ బంక్ లో ఫోన్ పే నిలిపివేత



నిధులు స్వాహా జరిగిన రాజంపేట ఆర్టీసీ డిపో ఆవరణలోని పెట్రోల్ బంక్

**రాజంపేట, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త**

ప్రభుత్వరంగ సంస్థ ఆర్టీసీలో నిధులు దుర్వినియోగం అంత సులభం కాదు. అయితే ఆర్టీసీ ఆధ్వర్యంలో ఏర్పాటు అయిన ఓ పెట్రోల్ బంకులో ఈ ఏకంగా 63 లక్షలు స్వాహా అయినా అధికారులు పట్టించుకోలేదంటే వారికి బాధ్యత లేదా? ఆర్టీసీ టెండర్లు పిలిచి ఇచ్చిన కాంట్రాక్టర్ దేనా బాధ్యత. అలా అయితే కాంటాక్టర్ నుంచి అధికారులు ఎందుకు స్వాహా చేసిన నిధులు రికవరీ చేయలేదు. కాంట్రాక్టర్ ఏర్పాటు చేసుకున్న పంపు బాయ్స్ విధులు స్వాహా చేస్తే బాధ్యత ఎవరిది? ప్రతిరోజు సగటున మూడు లక్షలు సేల్స్ జరిగే పెట్రోల్ బంకులో ఆ మేరకు నిధులు కనిపించకపోతే బాధ్యత ఎవరిది? ఫోన్ పే సొమ్ము డిపో మేనేజర్ ఖాతాలో జమ కావాల్సి ఉండగా కావడం లేదంటే చూసుకోవాల్సిన బాధ్యత ఆయనకు లేదా? రాజంపేట ఆర్టీసీ డిపో ఆవరణలో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ఏర్పాటు చేసిన పెట్రోల్ బంకులో స్వాహా అయిన అరవై మూడు లక్షల నిధులకు బాధ్యత ఎవరన్నది ఇప్పుడు ఉన్నతాధికారులు తేల్చాల్సి ఉంది. ఇప్పటికే రాజంపేట అర్బన్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయిన ఈ వ్యవహారానికి సంబంధించిన సమాచారం ఇలా ఉంది.

రాజంపేట ఆర్టీసీ డిపో ఆవరణలో ఆర్టీసీ పెట్రోల్ బంకు ఏర్పాటు ఏర్పాటు చేసి నిర్వహణ చేసేందుకు సంస్థ టెండర్లు పిలిచింది. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ఇక్కడ పెట్రోల్ బంక్ ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చింది. బంక్ నిర్వహణ కోసం ఆర్టీసీ టెండర్లు పిలిచింది. నంద్యాలకు చెందిన కే చంద్రమోహన్ టెండర్ తగ్గించుకున్నారు. 14 మంది పెట్రోల్ పంపు బాయ్స్ ఏర్పాటు చేసేందుకు ఆర్టీసీ అనుమతి ఇచ్చింది. అంటే సంస్థలో లావాదేవీలకు సంబంధించి కాంట్రాక్టర్కు బాధ్యత ఉంది. పంపు బాయ్స్‌కు ప్రతినెల జీతాలు చెల్లించేందుకు గాను ఒక నెల మొత్తాన్ని కాంట్రాక్టర్ నుంచి ఆర్టీసీ డిపాజిట్‌గా తీసుకుంది. ఈ విధంగా ఆర్టీసీ డిపో ఆవరణలో పెట్రోల్ బంక్ నిర్వహణ ప్రారంభించారు. గత ఏడాది డిసెంబర్ 7 న రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రామప్రసాద్రెడ్డి ప్రారంభించారు. మూడు నెలపాటు పెట్రోల్ బంక్ నిర్వహన సాగింది. ప్రతి రోజు పెట్రోల్ సేల్ పట్టి సమంత క్లర్కు అందజేయాల్సి ఉంటుంది. అలాగే ఫోన్ పే అయితే డిపో మేనేజర్ మొబైల్ నెంబర్ ఖాతాకు వెళుతుంది. ఈ మేరకు పెట్రోల్ బంక్ నిర్వహణకు సంబంధించి ఒక లాప్టాప్ కూడా డిపో మేనేజర్‌కు అందజేసినట్లు సమాచారం. అంటే యూపీఐ లావాదేవీలు ఏమి జరిగినా డిపో మేనేజర్ ఖాతాకు జమవుతాయి. ఇదే గత 8 నెలలుగా ఫోన్‌పేలో డిపో మేనేజర్ పేరుతో ఉన్న స్కానర్ పక్కనపెట్టి ఇక్కడ పంపు బాయ్స్గా చేరిన కొందరు విద్యార్థులు తమ నెంబర్లతో ఫోన్ పే స్కానర్లు ఏర్పాటు చేసుకొని సొంతానికి వాడుకున్నారు. ఒక విద్యార్థిని చూసి మరొక విద్యార్థి ఇలా అందరూ ఎవరికి దొరికిన కాడికి వారు స్వాహా చేశారు. ఇలా స్వాహా చేసిన మొత్తం 53 లక్షలకు చేరింది. ఆ తర్వాత స్వాహా విషయం ఉన్నతాధికారులదృష్టికి వెళ్లింది. నిధులు స్వాహాపై రాయచోటి డిపిటి ఓ రాజంపేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈమేరకు రాజంపేట అర్బన్ పోలీసులు 29 మంది పంపు బాయ్స్‌పై కేసు నమోదు చేశారు. అలాగే విజయవాడ నుంచి వచ్చిన ప్రత్యేక ఆడిటింగ్ అధికారి మరో 10 లక్షలు కూడా దుర్వినియోగం అయినట్టు బయట పెట్టినట్లు సమాచారం. దీంతో పెట్రోల్ బంక్ లో స్వాహా అయిన మొత్తం 63 లక్షలకు చేరింది. నిధులు ఎలా స్వాహా చేశారు, బాధ్యత లేకుండా నిరక్ష్యం ఎవరు వహించారు, స్వాహా జరుగుతున్నా అధికారులకు తెలియకుండా ఎలా సాధ్యమనిఅర్బన్ సిఐ నాగార్జున రాజపేట ఆర్టీసీ డిపో మేనేజర్ రమణయ్యను ప్రశ్నించారు. విధుల స్వాహాకు సంబంధించి జిల్లా ఆర్టిసి విచారణ నిర్వహించి రాష్ట్ర అధికారులకు నివేదిక పంపారు. రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ స్థలాలలో పెట్రోల్ బంకుల లీజుకి ఇచ్చే వ్యవహారం వైసిపి హయాంలో జరిగింది. ఈ సందర్భంగా సంస్థకు ,కాంట్రాక్టర్కు, ఆయిల్ సంస్థలకు మధ్య జరిగిన అవగాహన ఒప్పందాలను ఉన్నత స్థాయిలో పరిశీలిస్తున్నారు. ఆర్థిక లావాదేవీలకు సంబంధించి అజమాయిషి చేయాల్సిన డిపో మేనేజర్ ఆ బాధ్యతలను క్రింది స్థాయిలో ఎవరికి అప్పగించారు. కాంట్రాక్టర్కు ఎంతవరకు బాధ్యత ఉంటుంది, పంపు బాయ్స్‌ను ఏర్పాటు చేసింది కాంట్రాక్టర్ అయినప్పుడు బాధ్యత ఆయనకు ఉండదా అనే విషయాన్ని కూడా పరిశీలిస్తున్నారు. ముందు స్వాహా అయిన సొమ్మును రికవరీ చేసే అంశంపైనే ఆర్టిసి దృష్టి సారించినట్లు తెలిసింది. సొమ్ము రికవరీ కావాలంటే పోలీసుల విచారణ వేగంగా జరగాల్సి ఉంటుంది. కేసు నమోదు చేసిన పంపు బాయ్స్ ను ముందు అదుపులోకి తీసుకొని సొమ్ము రికవరీ చేయాల్సి ఉంటుంది. వారి పేర్లతో ఫోన్పే స్కానర్లు ఏర్పాటు చేసుకుని ఎంత స్వాహా చేసింది పక్కాగా ఆధారాలు దొరుకుతాయి. అయితే పంపు బాయ్స్ స్వాహా చేసిన సొమ్ములో ఆర్టిసి అధికారులకు వాటా ఏమైనా ఉందా అన్న కోణంలో కూడా ఉన్నతాధికారులు విచారణ జరుపుతున్నారు. వాటా లేకపోతే మూడు నాలుగు నెలల నుంచి ఈ స్వాహా తెలిసి కూడా అధికారులు ఎందుకు ప్రేక్షక పాత్ర పోషించారనే అనుమానాలు కూడా వ్యక్తం అవుతున్నాయి. మరోవైపు కాంట్రాక్టర్ తీరు కూడా అనుమానాలకు తావిస్తోంది. ఎందుకంటే టెండర్ ద్వారాసంస్థ నుంచి నిర్వహణ ఒప్పందాన్ని చేసుకున్నది కాంట్రాక్టర్ కావడంవల్ల ఆయనకు కూడా పక్కాగా బాధ్యత ఉంటుంది. పోలీసులు కేసు నమోదు చేసిన వెంటనే ఓ విద్యార్థి ఏకంగా ఒకేసారి 1.80 లక్షలు ఆర్టీసీకి చెల్లించినట్లు తెలిసింది. మరో ఇద్దరు కలిపి మొత్తం 2.35 లక్షలు ఇప్పటివరకు రికవరీ అయినట్లు సమాచారం. మిగతా సొమ్ము రికవరీ ఎవరు చేస్తారు. ఎవరినుంచి చేస్తారు. చేయకపోతే ఆ నష్టం ఆర్టీసీ భరించాల్సిందేనా. ఈ ప్రశ్నలకు ఆర్టీసీ ఉన్నతాధికారులు త్వరలోనే తేల్చి నిర్ణయం తీసుకుంటారని ఆశిద్దాం. రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ స్థలాలలో ఏర్పాటుచేసిన పెట్రోల్ బంక్ లనిర్వహణలో రాజంపేటలో జరిగిన స్వాహా నేపథ్యంతో సంస్థలో ఉన్న లోపాలు బట్టబయలు అయ్యాయి. రాజంపేట డిపో పరిధిలోని పెట్రోల్ బంకులో ప్రస్తుతం ఫోన్ పే లావాదేవీలు నిలిపివేశారు. దీనివల్ల భవిష్యత్తులో రాజంపేట డిపోలో జరిగిన సంఘటనలు మిగతా చోట్ల పునరావృతం కాకుండా ఉండాలంటే పక్కా నిబంధనలతో ఆర్థిక లావాదేవీల పై ప్రతిరోజు నిర్వహణ వంటి నిర్ణయాలను ఆర్టీసీ సమగ్రంగా పరిశీలించి తుది నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ముఖ్యమంత్రి సూచనల ప్రకారం ప్రణాళికాబద్ధంగా జిల్లా అభివృద్ధికి కృషి

## అన్నమయ్య జిల్లా కలెక్టర్‌గా పని చేయడం

# అదృష్టంగా భావిస్తా

జిల్లా నూతన కలెక్టర్ నిశాంత్ కుమార్



బాధ్యతలను స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

**రాయచోటి, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త**

రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఇచ్చిన సూచనల ప్రకారం ప్రణాళిక బద్ధంగా అన్నమయ్య జిల్లా అభివృద్ధికి కృషి చేస్తానని, అన్నమయ్య జిల్లా కలెక్టర్ గా పని చేయడం అదృష్టంగా భావిస్తానని జిల్లా నూతన కలెక్టర్ నిశాంత్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం ఉదయం రాయచోటి కలెక్టరేట్ కు చేరుకున్న నూతన జిల్లా కలెక్టర్ కు వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. కలెక్టర్ ఛాంబర్లో వేద పండితుల ఆశీర్వచనాల అనంతరం ఉదయం 11:30 గంటలకు నిశాంత్ కుమార్ అన్నమయ్య జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014 ఐఏఎస్ బ్యాచ్ కు చెంది ఎక్సైజ్ శాఖ డైరెక్టర్‌గా పని చేస్తున్న తనను రాష్ట్ర ప్రభుత్వం అన్నమయ్య జిల్లా కలెక్టర్ గా నియమించిందన్నారు. అన్నమయ్య జిల్లా కలెక్టర్ గా పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు. జిల్లా సంయుక్త కలెక్టర్, సబ్ కలెక్టర్లు, డిఆర్ఓ, ఆర్డీఓ, జిల్లా అధికారుల బృందం, ప్రజా ప్రతినిధులు, ప్రజల సహకారంతో రాష్ట్ర ప్రభుత్వ ఆశయాలు ఆకాంక్షలకు అనుగుణంగా సంక్షేమ, అభివృద్ధి పథకాలను సమర్థవంతంగా అమలు చేసి జిల్లా అభివృద్ధికి పాటు పడతానని పేర్కొన్నారు. జిల్లాలో అభివృద్ధికి అవకాశం ఉన్న అంశాలపై దృష్టి సారించి జిల్లా ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. పరిశ్రమలు, మౌలిక సదుపాయాలు, రహదారులు, పునరుత్పాదక ఇంధన వనరులు ఇరిగేషన్ ప్రాజెక్టులపై దృష్టి సారిస్తానన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న రైతులకు ఆదాయం పెరిగేలా చర్యలు చేపడతామన్నారు. అనంతరం జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, సబ్ కలెక్టర్లు కళ్యాణి, భావన, డిఆర్ఓ మధుసూదన్ రావు, రాయచోటి ఆర్డిఓ శ్రీనివాస్, ఏవో నాగభూషణం లు పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే పలువురు జిల్లా అధికారులు, పాత్రికేయులు, ప్రముఖులు తదితరులు పుష్పగుచ్చాలు, పూల మొక్కలతో జిల్లా కలెక్టర్ కు స్వాగతం పలికి తమ అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఏపీఐఐసీకి పేదల భూములు పరిశీలన

ఆందోళనలో పర్లగొర్లపల్లె రైతులు... సబ్ కలెక్టర్ కు ఫిర్యాదు.





**తంబళ్లపల్లె సెప్టెంబర్ 14 ప్రభాతవార్త :**

తంబళ్లపల్లె మండలం రెడ్డికోట పంచాయతీ పర్లగొర్లపల్లి కు చెందిన నిరుపేద రైతుల భూములను రీసర్వే పేరుతో రెవిన్యూ అధికారులు రికార్డుల నుండి తొలగించి ఆ భూములను ఏపీఐఐసి అప్పగించి నష్టపరిహారం లేకుండా ప్రభుత్వం ముందుకు రావడంపై నిరుపేద రైతులు ఆందోళన చెందుతున్నారు. వివరాల్లోకెళితే రెడ్డికోట పంచాయతీ పర్లగొర్లపల్లె కు చెందిన సుమారు 20 మంది బడుగు బలహీన వర్గాలకు చెందిన రైతులు సుమారు 60 ఏళ్ళు గా ప్రస్తుత ఏపీఐఐసీకి కేటాయించిన భూముల్లో సాగు చేసుకుని జీవనం సాగించేవారు. గత 30 ఏళ్ల క్రితం రెవెన్యూ అధికారులు ఈ బాధిత రైతుల సాగు భూములకు పూర్తిస్థాయిలో విచారణ చేసి డీకేటీ పట్టాలు మంజూరు చేశారు. అప్పటినుండి ఆ భూములలో పంట సాగు చేసుకుని జీవనం సాగిస్తున్నారు. ఆ భూములను ఈమధ్య ఏపీఐఐసీకి కేటాయించడానికి రెవెన్యూ అధికారులు సర్వే చేసి నేడు రైతులకు ఇచ్చిన డీకేటి పట్టా పాస్ బుక్కుల నెంబర్లు కు ఖాతా నెంబర్లు సంబంధం లేదని రెవిన్యూ అధికారులు చెప్పడం విడ్డూరంగా ఉందని నిరుపేద రైతులు వాపోతున్నారు. వారు విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న పరిశ్రమలు ఏర్పాటుకు మేము వ్యతిరేకం కాదని అయితే గత 60 సంవత్సరాలుగా తమ ఆధీనంలో ఉండి సాగు చేసుకుంటున్న డీకేటి భూములు మాకు హక్కు లేదని చెప్పడంతో మా కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో సర్వే జరిపి ఈ నిరుపేద రైతులకు న్యాయం జరిగేలా చూడాలని మదనపల్లి సబ్ కలెక్టర్ కు రెడ్డి కోట పంచాయతీ పర్లగొర్లపల్లెకు చెందిన నిరుపేద రైతులు వినతిపత్రం సమర్పించినట్లు విలేకరులకు చెప్పారు.

# అధ్వానంగా ఉన్న జాతీయ రహదారులు



**ఓబులవారిపల్లి సెప్టెంబర్ 14 ప్రభాతవార్త**

ఓబులవారిపల్లి మండలం కడప చెన్నై ప్రధాన రహదారి మంగంపేట ముక్కు వారి పల్లి కొర్లకుంట అనంతరాజుపేట తదితర ప్రాంతాల వరకు. జాతీయ రహదారులు గొంతులో ప్రయాణికులు ప్రయాణించాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ప్రజల ఆరోపిస్తున్నారు అంతేకాకుండా రాత్రి వేళల్లో ద్విచక్ర . వాహనదారులు ప్రయాణించాలంటే తల ప్రాణంతో వస్తుంది అని కొంచెం నిరక్ష్యం చేసిన ప్రమాదాలు తప్పడం లేదని ఆయుర్వేదన వ్యక్తం చేస్తున్నారు సంబంధిత ఉన్నత అధికారులు నాయకులు చొరవ చూపి రోడ్డు మరమ్మతులు చేయించాలని ప్రయాణికులు ఇటు ప్రజలు వాహనాలు నడిపే డ్రైవర్లు అధికారులు కోరుతున్నారు మంగపేట వద్ద రాత్రి వేళల్లో కోడూరు వైపు వెళ్లేటప్పుడు దుమ్ము ధూళి కాలుష్యంతో పలు ప్రమాదాలు జరుగుతున్నాయి ని అలాగే జరిగాయని అక్కడ దుమ్ము ధూళి లేకుండా అధికారులు చర్యలు తీసుకుని పల్వరేజింగ్ మినుములు వ్యాపారం మరియు కన్సర్ యజమానులతో జాతీయ రహదారి పక్కనే కంకర క్వారీ ఉండడంతో ఎక్కువగా ముదులి జాతీయ రహదారిపై నిలిచిపోయి ప్రమాదాలు జరుగుతున్నాయని పరోపిస్తున్నారు అదేవిధంగా అక్కడ రోడ్డుపై దుమ్ము లేకుండా క్లీన్ చేయించాలని ప్రయాణికులు ప్రజలు అధికారులను కోరుతున్నారు.

# సీతారాముల కళ్యాణంలో జగన్మోహన్ రాజు

**రాజంపేట,సెప్టెంబర్14, ప్రభాతవార్త**

మండలంలోని హత్యరాల గ్రామపంచాయతీలో నూతనంగా నిర్మించిన శ్రీ రాముల వారి దేవాలయంలో ఆదివారం దిగిన సీతారాముల కల్యాణోత్సవంలో రాయంపేట టిడిపి అసెంబ్లీ ఇన్చార్జి జగన్ మోహన్ రాజు పాల్గొన్నారు. హత్యరాల గ్రామస్తుల ఆహ్వానం మేరకు హాజరై సీతారాముల కళ్యాణోత్సవమునకు హాజరై అర్చకుల ఆశీర్వాదం పొందారు. ప్రత్యేక పూజలు చేశారు. స్వామి ఆశీస్సులు ప్రజలకు ఎల్లప్పుడూ ఉండాలని వారు సుఖ సంతోషాలతో గడపాలని జగన్మోహన్ రాజు తెలిపారు. అనంతరం గ్రామస్తులు ఆలయ కమిటీ సభ్యులు రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తిని దుశ్యాలువతో పూలమాలవేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాజంపేట మార్కెట్ యార్డ్ చైర్మన్ గన్నేసుబ్బ నరసయ్య నాయుడు, టెక్సమో మల్లికార్జున నాయుడు, రాజంపేట రూరల్ ఉపాధ్యక్షుడు సతీష్ రాజు, టీఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షుడు పోలీ శివకుమార్, హత్యరాల ఆలయ కమిటీ సభ్యులు చవనా ఈశ్వరయ్య, కొవ్వూరు ఈశ్వరయ్య, రోహిత్, శివ, కృష్ణ, శంకర్, మోహన్, నవీన్, రాజంపేట తెలుగు యువత నాయకులు పాండురాజు, పరశురాం నాయుడు, తేజల ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.



అత్తిరాల నూతన రామాలయం కళ్యాణంలో పాల్గొన్న జగన్మోహన్ రాజు

# నేడు 34 టన్నులు యూరియా పంపిణీ

**దువ్వూరు, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని వివిధ రైతు సేవా కేంద్రాలలో సోమవారం 34 టన్నులు యూరియా పంపిణీ చేస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి అమర్ నాథ్ రెడ్డి తెలిపారు. దువ్వూరు2 రైతు సేవా కేంద్రంలో 12 టన్నులు, చింతకుంట రైతు సేవ కేంద్రంలో 10టన్నులు అలాగే దువ్వూరులోని ప్రైవేట్ దుకాణాలలో 12 టన్నులు మొత్తం 34 టన్నులు పంపిణీ చేస్తున్నాం అన్నారు. రైతులు తమ ఒరిజినల్ పాస్ పుస్తకం, ఆధార్ కార్డుతో రైతు సేవా కేంద్రానికి వెళ్లి యూరియా తెచ్చుకోవాలని అన్నారు. యూరియా పంపిణీ సక్రమంగా జరిగేందుకు రైతులు సహకరించాలని కోరారు. అయితే గతంలో మాదిరే పంపిణీ చేస్తారా లేక రైతులందరికీ యూరియా అందుతుందో లేదో వేచి చూడాలి. నాలుగు రోజుల క్రితం పంపిణీ కేంద్రాల వద్ద పలుకుబడి గల వ్యక్తులకే యూరియా అందిందని వార్తలు వచ్చాయి. ఇప్పుడైనా నిజమైన రైతుకు యూరియా అందాలని కోరుకుందాం.



# రాయచోటిలో శునకాల స్వైర విహారం

భయాందోళనలో పుర ప్రజలు

**రాయచోటి సెప్టెంబర్ 14 ప్రభాతవార్త**



అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి పురపాలక పరిధిలో రాత్రి పగలు అనే తేడా లేకుండా శునకాలు స్వైర విహారం చేస్తున్నాయి ప్రధాన రహదారులతోపాటు పురవీధులలో కుక్కలు గుంపులు గుంపులుగా తిరుగుతూ జనాలను భయాందోళనకు గురిచేస్తున్నాయి ఈ క్రమంలో ఒంటరిగా వెళ్లాలంటేనే ఎక్కడ కుక్కలో ఉన్నాయని బెరుకు బెరుకుగా వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఏ వీధిలో చూసినా పదుల సంఖ్యలో కుక్కలు గుంపులుగా చేరి భయందోళనలు సృష్టిస్తున్నాయి విద్యార్థులు పాఠశాలలకు వెళ్లాలంటే తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు అంతేకాకుండా వృద్ధులు పాదచారులు ఏ వీధిలో తిరగాలన్న కుక్కల భయంతో అడలిపోతున్నారు ఎటువైపు నుంచి వచ్చి మీద పడి దాడి చేస్తాయో అనే భయం ప్రజల్లో నెలకొంది. వివిధ పనుల నిమిత్తం బయటికి ఎలా వెళ్లాలని ఆందోళన చెందుతున్నారు. పాదాచార్యుల మీదనే కాకుండా ద్విచక్ర వాహనాలలో ప్రయాణించే వారిపై కూడా కుక్కలు దాడి చేస్తున్నాయి ఇది ఎలా ఉంటే ఏ వీధిలో తిరగాలన్నా కూడా కుక్కల బెడదతో బెంబేలెత్తిపోతున్నారు రాత్రి వేళలో కుక్కలు గుంపులు గుంపులుగా చేరి వీధులలో, రహదారులలో వెళ్లే వారి మీద దాడి చేయడం ఒక రకమైన సమస్య అయితే రాత్రి వేళల్లో విపరీతమైన అరుపులతో జనాలను ఇబ్బందికి గురిచేస్తున్నాయి వీధులలో ఇంటి ముందర పార్కింగ్ చేసి ఉన్న ద్విచక్ర వాహనాల సీటు, బ్యాగు, వైర్లను ధ్వంసం చేస్తున్నాయి అనేకమార్లు మున్సిపల్ అధికారులకు తెలియజేసిన ఏమాత్రం పట్టించుకోలేదని, పుర ప్రజలు ఆరోపిస్తున్నారు ఇప్పటికైనా ఉన్నతాధికారులు చొరవ తీసుకొని పట్టణంలో కుక్కల భారీ నుంచి ప్రజలకు రక్షణ కల్పించాలని పురపాలక ప్రజలు కోరుతున్నారు

# అంతరించిపోతున్న దేశవాలి పశుసంపద

మదనపల్లె నియోజకవర్గంలో పెంపకంపై ఆసక్తి.. నాటిరకం ఆవులతో వ్యవసాయంకు లాభసాటి



నాటీ రకపు దేశవాలి ఆవు



మదనపల్లె సమీపంలో ఉన్న దేశవాలీ ఆవులు



ఆవులకు ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన షెడ్లు

**మదనపల్లె, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త :**

నలభై ఏళ్ళ కిందట ఏ గ్రామంలోకి వెళ్ళినా, ఏ ఇంటి గడప తొక్కినా తొలుత కనిపించేది దేశవాలి(నాటి) పశుసంపదే. భారతదేశపు దేశవాలి పశుసంపదను ప్రపంచంలోని అభివృద్ధి చెందిన దేశాలు ఇక్కడ నుంచి వాటి బ్రీడ్‌ను తీసుకెళ్ళి అక్కడ పెంచుతున్నారు. ఆ దేశస్తులు మన ఆవులకు ఎంతో ప్రాముఖ్యత ఇస్తున్నారు. మన దేశంలో మాత్రం ఇవి రోజు రోజుకు అంతరించిపోతున్నాయి. ఇవి ఏ వాతావరణంకు అయినా తట్టుకొంటాయి. ఎక్కువ కాలం జీవిస్తాయి. ఇంతటి ప్రాముఖ్యత ఉన్న ఈ సంతతి కాలక్రమేనా అంతరించిపోతూ జర్సీ ఆవులు పోషణలోకి వచ్చాయి. ఎక్కడో అరుదుగా మాత్రమే ఈ దేశవాలి ఆవులు కనిపిస్తున్నాయి. అధికూడా కొందరు వీటి సంతతిని పెంచేందుకు మాత్రమే పోషిస్తున్నారు. వీటి ప్రాముఖ్యత గురించి ఈనాటి ప్రజానీకానికి తెలిస్తే ప్రతి ఒక్కరూ దేశవాలి ఆవులను పెంచేందుకు ఆసక్తి చూపుతారు. కాని వీటి ప్రాముఖ్యత గురించి ఎవరూ తెలియకపోవడంతో అధిక పాలిచ్చే జర్సీ ఆవులు, వ్యవసాయంను త్వరగా పూర్తి చేసేందుకు వినియోగిస్తున్న ట్రాక్టర్లపైనే మక్కువ చూపుతున్నారు. పొట్టిగా ఉన్న ఆవులు, భలంగా ఉండే గిత్తలు, ఎత్తైన ఎద్దులు, పొడివాటి కొమ్ములతో ఉన్న ఆవులతో అప్పట్లో వ్యవసాయం చేసేవారు. వీటి మీద ఎక్కువుగా ఆధారపడేవారు. వ్యవసాయం, పాలు, ఇతర పనులకు వీటిని వినియోగించేవారు. కంప్యూటర్ యుగం రావడం, ఆధునికవ్యవసాయంపైన మక్కువ చూపడం, పాల దిగుమతులు ఎక్కువుగా పెంచుకోవడం వల్ల రాను రాను దేశవాలి ఆవులను పోషించడం మానివేశారు. ప్రభుత్వం వీటి సంతతిని పెంచితే మునుపటి లాబా భారతదేశంకు దేశవాలి పశుసంపద కొరత తీరనున్నది.

**మదనపల్లె ప్రాంతాల్లో మొదలైన పెంపకాలు :**

దేశవాలి ఆవులను పెంచేందుకు మదనపల్లె ప్రాంతాల్లో మొదలెట్టారు. గతంలో ఈ ప్రాంతంలో వాతావరణానికి తట్టుకునే దేశవాలి పశుసంపదనంతా ఇక్కడికి తీసుకొచ్చి పెంచుతున్నారు. సేద్యంతో పని లేకపోయినా, పాలు తక్కువ ఇస్తున్నా వీటిని పోషిస్తున్నారు. ఇందుకు ఒకటే కారణం. భారతదేశానికి ఎంతో గుర్తింపునిచ్చే ఈ నాటీఆవులను పెంచాలన్న లక్ష్యంతో ఎక్కడెక్కడ నుంచో తీసుకొచ్చి ప్రత్యేకంగా వీటిని పోషిస్తున్నారు. ముఖ్యంగా రుషివ్యాలీ, సిటిఎం సమీపంలోని ప్రకృతి వనం, చీకలుబైలు, పోతబోలు, పలమనేరు, పీలేరు, వాల్మీకిపురం, నిమ్మనపల్లె, రామసముద్రం వంటి ప్రాంతాల్లో దేశవాలి ఆవులు దర్శనమిస్తున్నాయి. వీటి కోసం ప్రత్యేకంగా గడ్డి, షెడ్లు ఏర్పాటు, ఇతర సౌకర్యాలను కల్పించి పెంచుతున్నారు.

**ప్రకృతి వనంలా ఉన్న దేశవాలి ఆవులు :**

కనుమరుగు అవుతున్న దేశ వాలి పశుసంపదను ఇక్కడ పెంచుతున్నారు. గుజరాత్‌కుచెందిన జుర్, కాంక్రేజ్, రాజస్థాన్‌కు చెందిన థార్‌పార్కర్, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఒంగోలుజాతి, పుంగనూరు గిత్త, కర్నాటకాకుచెందిన హాళ్ళీకర్, మల్‌నాడ్, కాంగ్‌యామ్, మహారాష్ట్రకు చెందిన దేవిని, పంజాబ్‌కు చెందిన సాహీవాల్ రకాలైన మేలుజాతి పశుసంపదను పెంచుతున్నారు. ఇక్కడ 45 పాడి, ఎద్దులు ఇక్కడ ఉంటున్నాయి. పొలంలోని మూడు బోర్ల నుంచి వచ్చే నీటితో గడ్డిని పెంచుతూ ఈ జాతి ఆవులను పెంచుతున్నారు. ఇప్పుడు ఎక్కడచూసినా విదేశీకి చెందిన జర్సీ ఆవులే కనపడుతున్న తరుణంలో దేశావాలీ పశుసంపదను ఇక్కడ పెంచుతున్నారు. వీటి నుంచి వచ్చే పాలనే తాగుతున్నారు. గంజరం, పేడ, వేపాకుతో జీవావృతం తయారుచేస్తున్నారు. పచ్చగడ్డి దొరికే ప్రాంతాల్లో వీటిని మేపరులతో పోషిస్తున్నారు.

**దేశవాలి సంపదను కాపాడాలి : రైతు ఎంసివి ప్రసాద్**



దేశవాలి పశుసపందను ప్రతి ఒక్కరూ కాపాడాలి. ప్రభుత్వం కూడా వీటి సంతతని పెంచేందుకు ఆసక్తి చూపాలి. పోషించే రైతులకు రాయితీలు, బ్యాంకు రుణం ఇప్పించాలి. మన దేశానికి చెందిన ఆవులను కాపాడుకోకపోతే భవిష్యత్తులో ఇంతకంటే దారుణం మరోకటి ఉండదు. ఎక్కడ చూసినా జర్సీ ఆవులే కనపడుతున్నాయి. మన ఆవులు కనపడేలా చూడాలి.

## సుండుపల్లి, వీరబల్లి మండలాలను రాయచోటి రెవెన్యూ డివిజన్ లో కలపాలి

**సుండుపల్లి, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త :**

అన్నమయ్య జిల్లాలోని సుండుపల్లి, వీరబల్లి మండలాలను రాయచోటి రెవెన్యూ డివిజన్ లో కలపాలని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలోని మంత్రివర్గ ఉప సంఘానికి సుండుపల్లె మండల నివాసి రాయచోటి మండల లీగల్ సర్వీసెస్ కమిటీ మాజీ సభ్యులు యర్రపురెడ్డి విశ్వనాథరెడ్డి ఆదివారం ఒక పత్రిక ప్రకటన ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని జిల్లాలు, రెవెన్యూ డివిజన్లు, మండలాల సరిహద్దుల మార్పుకై అధ్యయనం కోసం ఎన్డీఏ కూటమి ప్రభుత్వం జిఒఆర్టీ నెంబర్ 1378 ద్వారా ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘం న్యాయం చేయగలదని ఆశాభావం వ్యక్తం చేశారు. రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గాన్ని పదకవితా పితామహుడు "అన్నమయ్య" పేరుతో నూతన జిల్లాగాను, అన్నమయ్య జిల్లా కేంద్రంగా, పార్లమెంట్ నియోజక వర్గానికి కేంద్ర బింధువుగా వున్న "రాయచోటి"ని జిల్లా కేంద్రంగా చేయడాన్ని ఆనాటి ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.

సుండుపల్లి వీరబల్లి మండల ప్రజలు రాయచోటి రెవెన్యూ డివిజన్ను కోరుకోవడానికి ప్రధానమైన కారణాలు ఏమిటంటే 1. సుండుపల్లి నుండి రాయచోటికి కేవలం 23 కిలో మీటర్ల దూరం 25 నిముషాల ప్రయాణ సమయం. 2. అన్ని వేళలా అందుబాటులో రవాణా సౌకర్యం మెండుగా వుండడం. 3. విద్య పరంగా, అన్ని విద్యా సంస్థలు రాయచోటిలో వుండటం. 4. 100 పిడికిలి ప్రభుత్వ ఆసుపత్రి ఉండి, అత్యాధునికమైన వైద్య సేవలు రాయచోటిలో మెండుగా వుండడం. 5 . రైతులు పండించుకొన్న పంటల్ని విక్రయించుకోవడానికి అనువుగా దగ్గరలో రాయచోటి మార్కెట్ యార్డ్ సదుపాయం కలిగి వుండడం. 6. సుండుపల్లె మండలంలోని సుదూర ప్రాంతాలైన పింఛా, సొంతంవారిపల్లె, రాయవరం లాంటి గ్రామాలకు సైతం రాయచోటి నుండి బస్సు సౌకర్యం కలిగి వుండడం. 7. సుండుపల్లి,వీరబల్లె మండలాలు రాయచోటి కోర్టు పరిదిలో వుండడం. 8. డిప్యూటి సూపరిడెంట్ వారి కార్యాలయం పరిదిలో సుండుపల్లి, వీరబల్లి వుండడం. 9. అభివృద్ధి, సేవా కార్యక్రమాలు అందించే అన్ని ప్రభుత్వ శాఖలకు అనుబంధంగా సుండుపల్లి, వీరబల్లి మండలాలకు సేవలు అందడం.

## 17న మండల సమావేశం

**దువ్వూరు, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:**

స్థానిక ఎంపీడీవో కార్యాలయంలోని సభా భవన్ లో ఈనెల 17వ తేదీ బుధవారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు పరిపాలన అధికారి వీరారెడ్డి తెలిపారు. ఈ సమావేశాన్ని ఎంపీపీ కానాల జయ చంద్రారెడ్డి ఆధ్వర్యంలో జరుగుతుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ప్రస్తుతం మంచినీటి సమస్య, వ్యవసాయం, యూరియా, వివిధ అభివృద్ధి పనులు తదితర అంశాలపై చర్చ జరుగుతుందని అన్నారు. మీ సమావేశానికి ఎంపీటీసీలు, జడ్పిటిసి, సర్పంచులు, మండల స్థాయి అధికారులు హాజరుకావాలని కోరారు.

## ఉమ్మడి జిల్లాలో వైభవంగా స్టేట్ ఆర్యవైశ్య

# జర్నలిస్ట్ సంక్షేమ సేవ సంఘం ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**బద్వేల్ అర్బన్ సెప్టెంబర్ 13 : ప్రభాతవార్త :**

శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య జర్నలిస్టు సంక్షేమ సేవా సంఘం ఆవిర్భావ దినోత్సవం వేడుకలు కడప/ అన్నమయ్య ఉమ్మడి జిల్లాలో పలువురు జర్నలిస్టుతో కలిసి ఆదివారం బద్వేల్ పట్టణంలోని వెంకటేశ్వర కళ్యాణ మండపంలో రాష్ట్ర కన్వీనర్ రవికుమార్ మరియు కోకన్వీనర్ల ఆదేశాల మేరకు బద్వేల్ పట్టణంలో వైభవంగా నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి కడప అన్నమయ్య ఉమ్మడి జిల్లాలలోని పలువురు జర్నలిస్టులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు, ముందుగా ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు దేవతి లలిత, స్టేట్ ఉపాధ్యక్షురాలు కొండపల్లి దేవి, వనితా క్లబ్ అధ్యక్షురాలు చింతకుంట ధనలక్ష్మి, పత్తి హేమలత, పుష్పలత, వల్లంకొండు ధనలక్ష్మి, అక్కిసెట్టి జ్యోతిర్మయి, కొండపల్లి సుగుణ, లక్ష్మీకాంతమ్మ సముద్రాల పద్మావతి ల ఆధ్వర్యంలో పలువురు జర్నలిస్టుల తో కలిసి జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని నిర్వహించి, అనంతరం అమ్మవారి ప్రార్థనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో హాజరైన పలువురు మహిళలకు శాలువాతో సత్కరించడం జరిగింది, అలాగే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కొండపల్లి చిన్న సుబ్బారావు, మాజీ అధ్యక్షులు కె.వి సుబ్బారావు, మున్సిపల్ వైస్ చైర్మన్ రాచపూడి వెంకట సాయి కృష్ణ, ఏపీ ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పరిటాల వెంకటసుబ్బయ్య, సీనియర్ న్యాయవాది పి.వి.ఎన్ ప్రసాద్, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కనుమరుల పూటీ ప్రసాద్, శ్రీ రాచపూడి నాగభూషణం కళ్యాణ మండపం అధినేత డాక్టర్ రచపూడి దిలీప్ కుమార్, మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్, పెసల నాగరాజ ఫౌండేషన్ నిర్వాహకులు పెసల నాగరాజు, వాసవి క్లబ్ అధ్యక్షులు అనుమల శెట్టి సిద్దయ్య, చాటుకొండు వెంకటసుబ్బయ్యతో పాటు పలువురు పాల్గొన్న వారికి సాధర్వంగా ఆహ్వానం పలికి శాలువా తో పలువురిని జర్నలిస్టులు వారిని సత్కరించారు, అలాగే ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి జర్నలిస్టులను వారి సేవలను అభినందిస్తూ పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు శాలువాతో సత్కరించడం జరిగింది, అలాగే ఉమ్మడి జిల్లాలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు హాజరైన పలువురికి శివా టెక్స్ టైల్స్ యజమాని తులసి వెంకట శివనారాయణ, పావని టెక్స్ టైల్స్ యజమాని కోట మధుసూదన్ సహకారంతో పలువురికి పట్టు పంచ, పట్టు టవలను పలువురికి అందజేశారు, జర్నలిస్ట్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు మాట్లాడుతూ స్టేట్ ఆర్యవైశ్య జర్నలిస్ట్ సంక్షేమ సేవా సంఘం అనే కమిటీని కన్వీనర్ రవికుమార్, మరియు కో కన్వీనర్స్ ఒక నామకరణం చేయడం ఎంతో సంతోషకరమన్నారు, ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి వారిదలా పని చేసే జర్నలిస్టులు సేవలు మరువ లేనివన్నారు, ఆంధ్రప్రదేశ్ లోని ప్రతి మండలం, ప్రతి నియోజకవర్గ స్థాయిలో ఆర్యవైశ్య జర్నలిస్టులను గుర్తించి ఒక వేదిక పైకి ఆహ్వానం పలికి ఒక కమిటీని ఏర్పాటు చేయడం అనేది చాలా గొప్ప సంకల్పమని పలువురు వక్తలు కన్వీనర్ కోకన్వీనర్లకు వారు అభినందనలు తెలిపారు, కడప అన్నమయ్య జిల్లాలలో పనిచేసే జర్నలిస్టులకు ఏ అవసరం వచ్చిన తాము ఎల్లవేళలా వారికి చేయూతనిచ్చే విధంగా అందుబాటులో ఉంటామన్నారు, సమిష్టి కృషి తో మరికొందరు కూడా ఆర్యవైశ్యులు జర్నలిస్టులుగా ముందుకు వచ్చి మనలో మనకు అనేక రకాలుగా సహాయ సహకారాలు అందించే విధంగా కృషి చేయాలన్నారు, అమ్మవారి ఆశీస్సులతో మీ సంఘం



దిన దిన అభివృద్ధి చెందాలని పలువురు ఆశీర్వదించారు, అనంతరం కడప అన్నమయ్య ఉమ్మడి జిల్లాల ఆవిర్భావ దినోత్సవ వేడుకల ఇంచార్జ్ వల్లంకొండు వెంకటరమణ, చలపాటి రవికుమార్ తోపాటు పలువురు మాట్లాడుతూ కలం కౌంటర్ అధినేత రవికుమార్ గత కొన్ని సంవత్సరాలుగా రాష్ట్రంలో ప్రతి మండల స్థాయిలో ఉన్నటువంటి ఆర్యవైశ్య జర్నలిస్టులను గుర్తించి ఒక గ్రూపులోకి చేర్చి ఒక వేదిక పైన కలవాలని దృఢ సంకల్పంతో గత నెల 31వ తారీఖున పెనుగొండలోని అమ్మవారి పాదాల చెంత ఆర్యవైశ్య మీడియా సోదరుల ఆత్మీయ సమావేశాన్ని ఏర్పాటు చేయడం అక్కడ స్టేట్ ఆర్యవైశ్య జర్నలిస్టుల సంక్షేమ సంఘం అని నామకరణం చేసి రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో నియోజకవర్గాలు ఆవిర్భావ దినోత్సవం వేడుకలను అంగరంగ వైభవ నిర్వహించుకోవడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు, రాష్ట్ర కన్వీనర్ రవికుమార్, కో కన్వీనర్ దేవతి భగవత్ నారాయణ, భవిరిశెట్టి రామారావు, గోగుల శ్రీనివాసరావు, ఓబుల శెట్టి రాధాకృష్ణ దాస్, చెక్క కేశవ గారి ఆదేశాల మేరకు ఆదివారం కడప అన్నమయ్య ఉమ్మడి జిల్లాలైన బద్వేల్ పట్టణంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించుకోవడం కనుల పండగగా ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది, ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా బద్వేల్ జర్నలిస్ట్ సంఘం తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఆవిర్భావ సంబరాలలో ప్రత్యేక కేక్ కట్ చేసి పలువురికి స్వీట్ తినిపించి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలువురికి ప్రత్యేక విందు నిర్వహించడం జరిగింది. ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో చీదేళ్ల సుబ్బారావు, కొండపల్లి వెంకట సుభాష్ కుమార్, చెవుల జయప్రసాద్, నేలపాటి లక్ష్మీనారాయణ, తల్లం సుధాకర్, మెంటా వెంకట నాగేంద్ర, ప్రసాద్, కొణిజేటి చంద్రశేఖర్, చిదెల్ల వెంకటసుబ్బయ్య, సతీష్, రామకృష్ణ, మోటపోతుల శివకుమార్, అంబటి వెంకట బాలాజీ బైసాని కిరణ్ కుమార్, చందన్ కుమార్ తో పాటు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు





## అన్నదానంలో పాల్గొన్న అమీర్ బాబు..



**కడప కార్పొరేషన్ సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:**

మానవాళికి శాంతి సందేశం మహమ్మద్ ప్రవక్త అందించారని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు విఎస్. .అమీర్ బాబు, మాజీ డిప్యూటీ మేయర్ ఆరిఫుల్లా అన్నారు. ఆదివారం కడప నగరంలోని 28వ డివిజన్ శామీర్ ఆధ్వర్యంలో మిలాద్ ఉన్ నబి సందర్భంగా జరిగిన అన్నదానం చేశారు. ముఖ్య అతిథిగా టిడిపి నేతలు అమీర్ బాబు, అరిఫుల్లా, గోవర్ధన్ రెడ్డి లు పాల్గొని (బార్మీ) అన్నం వడ్డించారు.

## అంజన్ రెడ్డికి ప్రజాసేవా రత్న పురస్కారం

**ప్రొద్దుటూరు అర్బన్, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:**

గుంటూరు జిల్లాలోని చిలకలూరిపేటలో జయ జయ సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీ సాయి ప్రజాసేవ రత్న పురస్కారాల కార్యక్రమం చిలకలూరిపేట ప్రముఖ ఆధ్యాత్మిక సామాజిక సేవా సంస్థ శ్రీ దత్త సాయి అన్నదాన సమాజం అన్నదాన సమాజ వార్షికోత్సవం సందర్భంగా 13వ తారీకు శనివారం పట్టణంలోని కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ మెడికల్ అసోసియేషన్ హాల్లో శ్రీ సాయి ప్రజాసేవ రత్న ఉత్తమ జాతీయ సేవా పురస్కారాల కార్యక్రమం జరిగింది, రెండు తెలుగు రాష్ట్రాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సాయి భక్తులు ఆధ్యాత్మిక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించేవారు. వివిధ స్వచ్ఛంద సేవా సంస్థ ల నిర్వాహకులు అధికంగా హాజరైనారు. ఈ కార్యక్రమంలో మాస పత్రిక సంపాదకులు, గండి మాజీ పాలక మండలి సభ్యులు, రెడ్డి సంఘాల ప్రతినిధి, అధ్యాత్మిక, సామాజిక సేవా రంఘాలలో సేవలందిస్తున్న బైరెడ్డి అంజనరెడ్డిని ఐఎస్ఓ గుర్తింపు పొందిన జై జై సాయి ట్రస్ట్ వారు శ్రీ సాయి ప్రజాసేవ రత్న ఉత్తమ జాతీయం సేవ పురస్కారంతో చిలకలూరిపేట మున్సిపల్ చైర్మన్ షేక్ కరీముల్లా, చిలకలూరిపేట మార్కెట్ యార్డ్ చైర్మన్ కోడి హనుమంతరావు జై జై సాయి ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ డాక్టర్ పూసపాటి బాలాజీ, షిరిడి దత్త సాయి రామ్ అన్నపూర్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మద్ది రమేష్ బాబు చేతుల మీదుగా సన్మానించి మొమెంటో అందించారు.




## చంద్రశేఖర్ రెడ్డి సేవలు సరస్మనీయం

**బద్వేల్ అర్బన్ సెప్టెంబర్ 14 ప్రభాతవార్త :**

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కీశే కొండు చంద్రశేఖర్ రెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ డీ.సీ గోవిందరెడ్డి తో పాటు పలువురు వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు, అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అనంతరం ఎమ్మెల్సీ డి,సి గోవిందరెడ్డి మాట్లాడుతూ కొండు చంద్రశేఖర్ రెడ్డి వైఎస్ఆర్సిపి పార్టీలో అనేక సంవత్సరాలుగా ఉంటూ పార్టీ గెలుపు కోసం అహర్నిశలు కృషి చేశారన్నారు, ప్రతి ఎలక్షన్ లో ఎంతో చురుగ్గా పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటూ పార్టీ గెలుపు కోసం వారి వంతు శక్తివంచన లేకుండా కృషి చేసిన వారిని వారి సేవలను కొనియాడారు, మంచితనానికి మారుపేరుగా ఉంటూ పలువురు మన్ననలు పొంది మంచి గుర్తింపు తెచ్చుకున్న కొంద్రు చంద్రశేఖర్ రెడ్డి మృతి నేటికి సంవత్సరం అయిన వారి జ్ఞాపకాలు మరువలేకపోతున్నామన్నారు, వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని వారు ఆకాంక్షించారు, ఈ కార్యక్రమంలో నియోజక వర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త కల్లూరి రమణారెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి సింగ సాని గురు మోహన్ ,బద్వేలు మున్సిపాలిటీ పట్టణ అధ్యక్షుడు సుందర రామిరెడ్డి, బద్వేల్ జడ్పిటిసి పోలిరెడ్డి, బద్వేలు పార్టీ మండల కన్వీనర్ మల్లేశ్వర్ రెడ్డి, అట్లూరు మండల పార్టీ మండల అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, జిల్లా అనుబంధ విభాగాల నాయకులు వంకెల పెద్ద పోలిరెడ్డి, బ్రహ్మానంద రెడ్డి, రాజారెడ్డి, రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి, బి కోడూరు మండలం పార్టీ సీనియర్ నాయకులు యోగానంద రెడ్డి, సాంబశివారెడ్డి, జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షుడు సాయి నారాయణరెడ్డి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# తనలా ఉన్నవారికి ఉపాధి ఇస్తూ..

**ఒక్క అవకాశమివ్వండి. నా శరీరానికే సమస్య. నా మెదడుకు కాదు.. ఇంటర్వ్యూకు వెళ్లిన ప్రతిసారి అక్కడివారికి దిశా పాండ్యా చెప్పే మాటే ఇది! అయినా 17 తిరస్కరణలు తప్పలేదు. అలాంటి తను ప్రముఖ సంస్థల్లో పనిచేసింది. అథ్లెట్‌గా గుర్తింపు తెచ్చుకుంది. తనలా సమస్య ఉన్నవారికి ఉపాధి అవకాశాలూ చూపిస్తోంది. ఇంతకీ ఎవరీమె? ఎమిటామె సమస్య !**



నాన్న సలహా మేరకు డిజెబిలిటీ సర్టిఫికెట్ తెచ్చుకుందామని గవర్నమెంట్ ఆఫీసుకి వెళ్లింది దిశ. ఒక కళ్లు లేని అమాయిని సాయమడిగితే తన దఖాస్తునీ పూర్తిచేసింది. అప్పుడా అమ్మాయి 'మీ సమస్యేంటి' అనడిగితే నేను 'మరుగుజ్జు' అని సమాధాన మిచ్చింది దిశ. అర్థం కాలేదా అమ్మాయి దీంతో 'నా కాళ్లూ చేతులూ మిగతావారి కంటే చిన్నగా ఉంటాయని చెప్పింది దిశ. దానికామె అవయవాలన్నీ బాగానే పనిచేస్తున్నాయి కదా! అలాంటప్పుడు నీకు నువ్వు లోపమున్న వ్యక్తిగా ఎందుకు చెప్పుకొంటున్నావ్ అనడిగిందట. ఆలోచనలో పడిన దిశ సర్టిఫికెట్ తీసుకోకుండానే వెనుదిరిగింది. దిశ ఎత్తు 4.2అడుగులే. ఈమెది ముంబయి. జన్యులోపం కారణంగా అలా పుట్టింది. ఆటలన్నా, డాన్స్ అన్నా ప్రాణం. కానీ స్కూల్లో తోటివిద్యార్థులు చేర్చుకునేవారు కాదు. పెద్దయ్యేకొద్దీ పరిస్థితి మరీ దారుణంగా మారింది. ఏం చేసినా ఏడిపించేవారు. బయటికి వెళ్లాలంటేనే భయపడేది. ఈ క్రమంలో కాలేజీలో ఫెయిల్ అయ్యింది.

**ఆటల్లోనూ అడుగుపెట్టి ....** ఆమె అమ్మానాన్నలదీ ఇదే సమస్య. అయినా కూతురిని అన్నింటా ప్రోత్సహించేవారు. అలాంటిది ఆమె ఫెయిల్ అయ్యేసరికి తండ్రి దిగులుపడ్డాడు. ఆయన్నలా చూడలేకపోయింది దిశ. అందుకే ఖాళీ సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని గ్రాఫిక్ డిజైనింగ్ చేసింది. ఆపై డిగ్రీ పూర్తయ్యింది. రెండు డిగ్రీలతో మంచి ఉద్యోగం ఖాయం. నాన్న ముందు గర్వంగా నిలబడొచ్చు అనుకుంటే.. అర్హతలన్నీ సరే కానీ.. మీరు ఉంటే ఇతరులు ఇబ్బందిగా ఫీలవుతారు అని తిరస్కరించేవారు. అర్హత ఉన్నా రూపం కారణంగా తిరస్కరించడంతో కుంగిపోయింది. దీంతో ఆమె తండ్రి మనకీ డిజెబిలిటీ సర్టిఫికెట్ ఇస్తారు. దాంతో అయినా ప్రభుత్వోద్యోగం పొందొచ్చు. ప్రయత్నించు అన్నారట. కానీ ఆ కళ్లు లేని అమ్మాయి మాటతో దాన్ని వదిలి సొంతంగా ఉద్యోగం ప్రయత్నించింది దిశ. హెచ్‌డిఎఫ్‌సీ, బిస్లరీ వంటి ఎన్నో సంస్థల్లో గ్రాఫిక్ డిజైనర్‌గా పనిచేసింది. ప్రస్తుతం రిచ్స్ ఇండియా క్రియేటివ్ హెడ్. అనుకోకుండా రైల్లో పరిచయమైన మరో వ్యక్తి స్ఫూర్తితో త్రో బాల్‌లో రాణించింది. నేషనల్ పారా బ్యాడ్మింటన్ ప్లేయర్, మారథాన్లలోనూ పాల్గొంటోంది.

**వారికి సాయపడాలనే...** తనలా ఎంతోమంది ఇబ్బంది పడటం గమనించంది దిశ. వాళ్లకి సాయపడాలని 2018లో లిటిల్ పీపుల్ ఇండియా (ఎల్‌పిఐ) ప్రారంభించింది. దీనిద్వారా మరుగుజ్జులకు ఉద్యోగాలు, క్రీడల్లో అవకాశాలను చూపిస్తోంది. దీనికోసం కార్పొరేట్ సంస్థలతో ఒప్పందాలనూ చేసుకుంది. సినిమాలు, సర్కస్‌లు.. కారణమేదైతేనేం పొట్టిగా కనిపిస్తే నవ్వేవారే ఎక్కువ. కానీ ఆ ప్రభావం వారిపై చాలా ఉంటుం దన్నది మర్చిపోతున్నారు. కాబట్టే, చాలా మంది తమ రూపాన్ని చూసుకుని బాధనపడు తుంటారు. వాళ్లలో ఆత్మవిశ్వాసం నింపాలని ఎల్‌పిఐ ప్రారంభించా. ఏడుగురితో మొదలైన సంస్థలో ప్రస్తుతం 650 మంది సభ్యులున్నారు. ఉపాధి, క్రీడలు..నచ్చిన అంశాల్లో దేశవ్యాప్తంగా ఉన్న నాలాంటివారికి సాయమందిస్తున్నా. దీనికోసం ఎన్‌జిఓలతోనూ కలిసి పనిచేస్తున్నా. పొట్టి అనేకాదు, ఇంకా ఎన్నో రకాలుగా ఏడిపించడం సహజమే దాన్ని మనం పట్టించు కున్నప్పుడే ఓడిపోతాం. అలాకాకుండా వాట న్నింటినీ పక్కకునెట్టి, చుట్టూ ఉన్న అవకాశా లను అందుకుంటూ ముందుకు సాగండి. విజేతలుగా నిలుస్తా' అంటోన్న 39 ఏళ్ల దిశ టెడెక్స్ స్పీకర్ కూడా.

# ఎన్నికల హామీలను తక్షణం అమలు చేయాలి

మైదుకూరు, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులను ఆర్థికపరమైన అంశాల హామీ అమలు విషయంలో వంచనకు గురి చేయవద్దని ఇచ్చిన ఎన్నికల హామీలను తక్షణం అమలు చేయాలని రాష్ట్రోపాధ్యాయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు రఘునాథ రెడ్డి డిమాండ్ చేశారు. పట్టణంలోని కడప రోడ్డు మేధా డిఫెన్స్ కళాశాలలో ఎస్ టి యు కడప జిల్లా శాఖ అధ్యక్షుడు ఇలియాస్ భాష అధ్యక్షతన నిర్వహించిన కడప జిల్లా ఎస్టియు ద్వితీయ కార్యవర్గ సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం వలె నేటి ప్రభుత్వం కూడా ఉద్యోగ ఉపాధ్యాయులను మోస పుచ్చుతోందని సంవత్సరం క్రితం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఎంప్లాయ్ వెల్ఫేర్ స్కీమ్స్ వీటిని అమలు చేయలేదని 12వ పిఆర్సి అమలు ఇప్పటికే రెండు సంవత్సరాలు ఆలస్యం జరిగిందని కాని మధ్యంతర భృతి ప్రకటననే చేయలేదని ఇప్పటికి నాలుగు డిఏలు ఉద్యోగులకు ఈ ప్రభుత్వం బకాయి ఉందని 20 వేల కోట్లకు పైగా బకాయిలు ఇంకను చెల్లించవలసి ఉందని కానీ ఎటువంటి ఆశాజనకమైన పరిస్థితులు పాలక పక్షం వైపు నుంచి కనిపించడం లేదని కాబట్టి అక్టోబర్ నెలలో ఉద్యోగ ఉపాధ్యాయుల ఆర్థిక ప్రయోజనాల సాధనకై ఉద్యమ కార్యాచరణ కు దిగుతామని అందరూ సిద్ధంగా ఉండాలని ఈ సందర్భంగా రఘునాథ్ రెడ్డి పిలుపునిచ్చారు. మరోవైపు అసంబద్ధ తిరోగమన విధానాలతో విద్యా రంగానికి నష్టం వాటిల్లుతుందని మూల్యాంకన విధానాన్ని సవరించాలని ప్రశ్నాపత్రాల రూపకల్పనలో ప్రామాణికత పాటించలేదని ఆయన అభిప్రాయపడ్డారు డీఎస్సీ 2025 ద్వారా అన్ని ఖాళీలు భర్తీ చేసి బదిలీ పొందిన ప్రతి ఉపాధ్యాయుడికి రిలీవర్లను కేటాయించాలని కోరారు. ఈ కార్యవర్గ సమావేశం లో నాయకులు సురేష్ బాబు, సుబ్రహ్మణ్యం రాజు,బాల గంగిరెడ్డి, రమణారెడ్డి, సంగమేశ్వర్ రెడ్డి, పాలకొండయ్య, రామ్మోహన్, వెంకట సుబ్బయ్య, కొత్తపల్లి శీను, కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర, ఏఐటీయూసీ నాయకులు నాగ సుబ్బారెడ్డి, ఎస్ టి యు నాయకులు బండి సుధాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు సూర్య కృష్ణయ్య, గురుకుమార్, మల్లేష్ రెడ్డి, బి.కె సురేష్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఉపాధ్యాయ నాయకులు

## ఉచిత వైద్య శిబిరం

పోరుమామిళ్ల రూరల్, సెప్టెంబర్14 ప్రభాతవార్త:

పోరుమామిళ్ల మండలం రాజాసాహెబ్ పేట లోని కొత్త తిరువెంగళాపురం, కొత్త వెంకటాపురంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నేషనల్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ముత్యాల ప్రసాద్ రావు ఆధ్వర్యంలో ఆరోగ్యం క్లినిక్ డాక్టర్ సుజిత్ కుమార్.బి ఆధ్వర్యంలో దాదాపు 300 మందికి ఉచిత వైద్య శిబిరం ద్వారా అన్ని రకాల జబ్బులకు మరియు బీపీ షుగర్ వైద్యం చేసి ఉచితంగా మందులు ఇవ్వడం జరిగింది. గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజలకు అన్ని రకాల జబ్బులకు ప్రతివారం ఒక గ్రామంలో ఏర్పాటు చేసి పేద ప్రజలకు ఎలాంటి సమస్యలు జబ్బులకు గురికాకుండా వైద్యం చేయడం జరుగుతుందని డాక్టర్ సుజిత్ కుమార్ తెలియజేశారు.




## సిఐటియు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధ్యక్షురాలుగా సుకుమారి

అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి



లక్కిరెడ్డిపల్లి : సెప్టెంబర్ 14 ప్రభాతవార్త

అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ప్రాజెక్టు అధ్యక్షురాలు సుకుమారి పేర్కొన్నారు. ఆదివారం ప్రాజెక్ట్ మహాసభ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సి.ఐ. టి.యు. జిల్లా ప్రధాన కార్యదర్శి రామాంజులు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భాగ్యలక్ష్మిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం నూతన ప్రాజెక్టు కమిటీని ఎన్నుకున్నారు. ఈ కమిటీలో అధ్యక్షురాలుగా సుకుమారి, ప్రధాన కార్యదర్శిగా ఓబులమ్మ, వర్కింగ్ ప్రెసిడెంట్ గా లక్ష్మీదేవి, సహాయ కార్యదర్శిగా శ్రీవాణి, గౌరవ అధ్యక్షురాలుగా ప్రభావతిని ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి రామాంజులు మాట్లాడుతూ అంగన్వాడీలకు కనీస వేతనాలు పెంచాలని, రాబోయే రోజుల్లో అంగన్వాడీల సమస్యల పరిష్కారం కోసం చేసే పోరాటానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో నూతన కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## వేరుశనగ పంటకు బూడిద తెగుళ్ళు

రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలి.


వేరుశనగ పంటను పరిశీలస్తున్న దృశ్యం

తంబళ్లపల్లె సెప్టెంబర్ 14. ప్రభాతవార్త.

రాయలసీమ ప్రాంతంలోని తంబళ్లపల్లె నియోజకవర్గం లో స్థానిక రైతులకు వేరుశనగ పంట జీవనాధారం. నేడు వేరుశనగ పంట బూడిద తెగుళ్లతో పూర్తిగా నాశనమైందని ప్రభుత్వం వారికి నష్టపరిహారం చెల్లించాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కిసాన్ వైస్ చైర్మన్ సింగం రామకృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన తంబళ్లపల్లె మండలం లోని కోసువారిపల్లె, పెద్దగుట్టపల్లి ప్రాంతాలలో వేరుశనగ పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు బూడిద తెగుళ్లతో నష్టపోయిన వేరుశనగ పంటను ఆయనకు చూపించి వేరుశనగ పంటకు ఎకరాకు 15 వేల వరకు ఖర్చు చేసి నష్టపోయి అప్పుల పాలైనట్లు వివరించారు. ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ గతంలో వేరుశనగ పంట నష్టం జరిగినప్పుడు పంటలను రిజిస్టర్ చేసి రైతులకు నష్టపరిహారం చెల్లించే వారని అయితే నేడు సచివాలయ ఉద్యోగులు క్షేత్రస్థాయిలో పర్యటించకపోగా రైతులను రైతు సేవా కేంద్రాలకు పిలిపించుకొని పంటలు రిజిస్టర్ చేస్తున్నట్లు రైతులు మా దృష్టికి తెచ్చినట్లు చెప్పారు. వేరుశనగ పంట బూడిద తెగుళ్ళ తో నష్టపోయిన ప్రతి రైతును వ్యవసాయ అధికారులు గుర్తించి వారికి నష్టపరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. భవిష్యత్తులో వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయి పర్యటనలు చేసి తెగుళ్ళపై అవగాహన కల్పించాల్సి ఉందని అలా చేయకపోతే భవిష్యత్తులో వేరుశనగ పంట కనుమరుగయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై టిడిపిలో చేరికలు

ప్రొద్దుటూరు సెప్టెంబర్ 14 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ప్రొద్దుటూరు నియోజకవర్గంలో భారీగా వైసీపీ నుండి టిడిపికి చేరికలు జరుగుతున్నాయని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజు రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం టిడిపి కార్యాలయంలో ప్రొద్దుటూరు మండలం సోమలవారిపల్లె పంచాయతీ పరిధిలోని పెన్నా నగర్‌కి చెందిన వైసిపి నాయకుడు సయ్యద్ గండికోట నూర్ భాషా ఆధ్వర్యంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నంద్యాల వరదరాజు రెడ్డి కండువా కప్పి వారిని సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి పూర్తిగా తుడిచిపెట్టుకొని పోయి 11 సీట్లకే పరిమితమైన నేపథ్యంలో టిడిపి అధికారం చేపట్టి 16 నెలల కాలమైందన్నారు. మా సోదరుడు రాఘవరెడ్డితో చర్చించి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని తలంచి టిడిపిలో చేరడం మంచి ఆలోచన అన్నారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన గండికోట నూర్‌భాషా మాట్లాడుతూ నంద్యాల రాఘవరెడ్డి ప్రసాద్ రెడ్డి ల సహకారంతో తనను పార్టీలోకి ఆహ్వానించిన కౌన్సిలర్ మహమ్మద్ గౌస్ జగ్గు ఉల్లా తదితర నాయకులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. పార్టీలో చేరిన వారిలో సయ్యద్ జమాల్ భాష, సయ్యద్ ఖాజా హుస్సేన్, సయ్యద్ రఫీ, సయ్యద్ జాఫర్, అల్లా బకాష్, నూరుల్లా, గౌసులాజమ్, సయ్యద్ కరీముల్లా, సయ్యద్ సిద్దిక్, సయ్యద్ రసూల్, సయ్యద్ అమీర్, సయ్యద్ అలి తదితరులు ఉన్నారు. ఈ




కార్యక్రమంలో టిడిపి నాయకులు నంద్యాల వరప్రసాద్ రెడ్డి, తెదేపా పట్టణ అధ్యక్షుడు ఇవి సుధాకర్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జబీబుల్లా, కౌన్సిలర్ వైయస్ మహమ్మద్ గౌస్, మున్నా, రాష్ట్ర వక్ఫ్ బోర్డు డైరెక్టర్ బేపారి జాకీర్, బేపారి గౌస్ బాషా, నూరి, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల నాగరాజు, టౌన్ బ్యాంక్ చైర్మన్ బొగ్గుల సుబ్బారెడ్డి, తలారి రమేష్ కాచన శ్రీనివాస్ రెడ్డి పెన్నా నగర్ నాయకులు షామీర్, షరీఫ్, ఆటో బాషా, షరీఫ్ (కవి), ఖాసిం, ఆటో సుధాకర్, కులాయప్ప, సుబ్బరాయుడు, పెద్దబి, నరసింహ, పాములేటి, సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్వామివారికి ప్రత్యేక పూజలు

రామసముద్రం సెప్టెంబర్ 14ప్రభాతవార్త

రామసముద్రంమండలం లోని ములబాగల్ రోడ్డులోని కురిజల గ్రామంలోని శ్రీఆంజనేయస్వామి ఆలయంలో ఘనంగా ఆదివారం ఉదయం స్వామి ఆలయంలో స్వామి వారి విగ్రహానికి శుద్ధి చేసి స్వామివారికి పుష్పలతో అలంకరణ చేసి అభిషేకలు, అర్చనలు నిర్వహించిన ఆలయపూజారి కులశేఖర్ బటర్ ఆధ్వర్యంలో అర్చకులు శ్రీనివాస్ ఆచార్ ఘనంగా పూజలు నిర్వహించారు. అర్చకులు శ్రీనివాస్ ఆచార్ భక్తులకు స్వామివారిని దర్శనం కల్పించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.



## సీనియర్ సిటిజన్ల సంక్షేమానికి కమీషన్ వేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

మదనపల్లె, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త :

సీనియర్ సిటిజన్స్‌కు రాష్ట్ర స్థాయిలో కమీషన్‌ను ఏర్పాటు చేయాలని రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మునిగోపాలక్రిష్ణ డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలోని జీఆర్‌టి స్కూల్‌లో రాష్ట్ర సీనియర్ సిటిజన్స్ వేల్ఫేర్ అసోసియేషన్ సమావేశం నిర్వహించారు. అధ్యక్షులు డాక్టర్ మునిరత్నమయ్య, ఉపాధ్యక్షులు జగన్మోహన్, ట్రెజరర్ యుస్మాన్‌సాహెబ్, ఆర్గనైజర్ ఎంఎన్.నాయుడు, మహిళా ప్రతినిధి సరస్వతమ్మ ఆధ్వర్యంలో ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మునిగోపాల్‌క్రిష్ణ మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్ సంక్షేమానికి ప్రత్యేక మంత్రిత్వశాఖను ఏర్పాటు చేయాలని వయోవృద్ధులపై వేధింపుల నివారణకు 2007చట్టంను జిల్లా కలెక్టర్లు అమలు చేయబడేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. వయో వృద్ధులకు ఇండియన్ ఎయిర్ లైన్స్‌లో 25శాతం రాయితీ ఇవ్వాలని, ఏపిఎస్ ఆర్టీసిలో కూడా 25శాతం రాయితీ ఉన్నదన్నారు. కానీ వయో వృద్ధులకు, మహిళలకు రాయితీని కరోనా సమయంలో నిలిపివేశారన్నారు. దానిని తిరిగి పునరుద్దరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో డాక్టర్ గొల్లపూడి తిరుపతిరావుకు సామాజిక సేవా అవార్డు వచ్చినందుకు ఘనంగా సన్మానించారు. న్యాయవాది అనూరాధ, నాగమణిలను కూడా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జగన్‌మోహన్, టిసిఎల్ క్రిష్ణమూర్తి, క్రిష్ణకుమార్ వయోవృద్ధులు పాల్గొన్నారు.

# ప్రొద్దుటూరు జిల్లా సాధనకు ప్రతి ఒక్కరం పాటుపడదాం

ప్రొద్దుటూరు అర్బన్, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త :

ప్రొద్దుటూరు జిల్లా సాధన సమితి జేఏసీ నాయకులు ఆదివారం స్థానిక జార్జి క్లబ్‌లో వారు సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ ప్రొద్దుటూరు, మైదుకూరు, జమ్మలమడుగు ప్రాంతాల ప్రజలు, రాజకీయ నాయకులు, వ్యాపార, వాణిజ్య సంఘాలు, ప్రజా సంఘాలు, కుల సంఘాల నాయకులందరినీ ఏకత్రాటి పైకి తీసికొని వచ్చి ప్రొద్దుటూరు జిల్లా కేంద్రం సాదిద్దామని వివరించారు. జనాభా ప్రాతిపదికన కానీ, అవకాశాల ప్రాతిపదికన కానీ అన్ని రకాలుగా ప్రొద్దుటూరు జిల్లా కేంద్రానికి అనువైన ప్రాంతం అని, ప్రస్తుతం మన ప్రతిపాదనలో వున్న జమ్మలమడుగు, మైదుకూరు నియోజకవర్గాలకు దగ్గరగా వున్న ప్రాంతామని తెలిపారు. నంద్యాల, రాయచోటి వంటి పట్టణాలు ఇప్పటికే జిల్లా కేంద్రాలుగా మారాయని, మార్కాపురం, హిందూపురం, మదనపల్లె వంటి పట్టణాలు ప్రతిపాదనలో వున్నాయని గుర్తు చేశారు. మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తూ రెండో ముంబై, రెండో మైసూరు గా ఖ్యాతి గడించిన ప్రొద్దుటూరు ను తప్పనిసరిగా జిల్లా చేసుకోవాలని స్పష్టం చేశారు. జేఏసీ ఏర్పడిన 15 రోజులలో ఇప్పటికే పలు వ్యాపార సంఘాలు, కుల సంఘాల ప్రతినిధుల మద్దతు కోరామని, అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని ప్రొద్దుటూరు జిల్లా సాధనే ధ్యేయమన్నారు. త్వరలోనే తాము ప్రొద్దుటూరు ప్రజలతో ర్యాలీ, మానవ హారం నిర్వహించడంతో పాటు అసెంబ్లీ సమావేశాల సమయంలో మంత్రులు, ముఖ్యమంత్రి కి వినతిపత్రం సమర్పించనున్నామని తెలిపారు.




### జేఏసీలో ఎవరైనా బాధ్యతలు నిర్వహించవచ్చు

ప్రొద్దుటూరు జిల్లా సాధన సమితి జేఏసీ లో ప్రొద్దుటూరు ప్రజలు ఎవరైనా స్వచ్చందంగా బాధ్యతలు నిర్వహించవచ్చని జేఏసీ కో కన్వీనర్ శెట్టిపల్లె రాంప్రసాద్ రెడ్డి స్పష్టం చేశారు. ఇక్కడ కుల, మత, ధనిక, పేద తారతమ్యాలు లేవని, ఎవరైనా వచ్చి స్వచ్చందంగా ఉద్యమంలో పాల్గొని ఉద్యమాన్ని ముందుకు తీసుకుని వెళ్లవచ్చని వివరించారు. కేవలం అధిక సంఖ్యలో అందుబాటులో వుండగలిగే సభ్యులతో ప్రస్తుతం జేఏసీ ఏర్పాటైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు డాక్టర్ నాగదస్తగిరి రెడ్డి, సి.వి. సురేష్, కె.జె. రఘు రామిరెడ్డి, శెట్టిపల్లె రాంప్రసాద్ రెడ్డి, భాస్కర్ రావు, శ్రీయపు రెడ్డి వెంకట జనార్ధన్ రెడ్డి, శివారెడ్డి, సుధాకర్ రెడ్డి, గంగిరెడ్డి, బొర్రా రామాంజనేయులు, ముడిమెల కొండారెడ్డి, ఆయూబ్ ఖాన్, గజ్జల వెంకటేశ్వర రెడ్డి, బూతురు వెంకట్రామిరెడ్డి పాల్గొన్నారు.

## ధనపాల జగన్‌కు సన్మానం.

మైదుకూరు, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:



ఇంటర్నేషనల్ మహా బలిజ సంగం ఆహ్వానం మేరకు హైదరాబాద్ లోని జల విహార్ లో జరిగిన ఐకాన్ 10 సభలో పాల్గొన్న మైదుకూరు మాజీ ఎంపీపీ తెలుగు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ధనపాల జగన్‌కు సన్మానం జరిగింది. కార్యక్రమం లో భాగంగా ప్రఖ్యాతి గాంచిన శెట్టి వృత్తి ధర్మ గంటను అందరికీ చూపించి కులం లో ఎన్నో తగాదాలు పూర్వ క్కాల లాగా పరిష్కరించి మంచి స్థాయిలో ఉండాలని కమిటీ న్యాయవాదులకు మరియు వచ్చిన బలిజ కుటుంబ సభ్యులకి మాజీ ఎంపీపీ ధనపాల జగన్ వివరించారు.ఈ సందర్భంగా జగన్‌ని సన్మానించి మొమెంటోని అందజేశారు.ఈ కార్యక్రమం లో తమిళనాడు మాజీ సీఎస్ కె.ఎన్ కుమార్,తెలంగాణ హైడ్రా కమీషనర్ ఏవీ రంగనాథ్ మరియు ప్రముఖులు పాల్గొన్నారు.

## రాజంపేటలో 17న కల్వారి మహోత్సవం

రాజంపేట,సెప్టెంబర్14, ప్రభాతవార్త

ఈనెల 17వ తేదీ సాయంత్రం 5 గంటల నుంచి రాజంపేట ఎస్ ఆర్ కళ్యాణ మండపంలో కల్వారి మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మహోత్సవంలో హైదరాబాద్‌కు చెందిన కల్వారి టెంపుల్ వ్యవస్థాపకులు, పి. సతీష్ ప్రభువు సందేశాన్ని తెలియజేస్తారన్నారు. అలాగే సమాజంలో ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని, శాంతి నెలకొనాలని ప్రత్యేక ప్రార్ధనలు చేయనున్నట్లు చెప్పారు. మహోత్సవంలో క్రైస్తవ సోదరులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## క్రీడలలో జిల్లా స్థాయి నుండి రాష్ట్రస్థాయి అర్హత సాధించడంలో విద్యార్థుల సంబరాలు



సిద్ధవటం సెప్టెంబర్ 14 ప్రభాతవార్త

సిద్ధవటం శ్రీ వెంకటేశ్వర ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు స్కూల్ గేమ్ ఫెడరేషన్ (ఎస్ జి ఎఫ్) జిల్లా స్థాయి క్రీడల్లో రాష్ట్రస్థాయి అర్హత సాధించడంతో మండల కేంద్రమైన సిద్ధవటం శ్రీ వెంకటేశ్వర ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ఆదివారం విద్యార్థులు స్వీట్ లు పంచుకొని ఒకరినొకరు ఆనందమై పోయారు ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ వినోద్ మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడల్లో కూడా మంచి నైపుణ్యాన్ని సాధించే విధంగా శుక్రవారం కడపలోని డాక్టర్ వైయస్సార్ ఇండోర్ స్టేడియంలో జిల్లా స్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు క్రీడల్లో అర్హత సాధించే విధంగా విద్యార్థులు, రతీష్ చేతన్, కాంతిరేఖ, సూర్య తేజ, రామ్ లీలా మనోహర్, పూజిత్ సాయి, తదితరులు క్రీడల్లో మంచి నైపుణ్యత సాధించారని విద్యార్థుల తల్లిదండ్రులు కృషి పట్టుదల మరియు మండల విద్యాశాఖ అధికారులు కృషివల్లే క్రీడల్లో విద్యార్థులు నైపుణ్యత సాధించామని రాబోయే రోజుల్లో మరెన్నో విజయాలు సాధించాలని విద్యార్థులను అభినందించారు ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ శ్రీరామ్, క్రీడల మాస్టర్ శ్రీకృష్ణ విద్యార్థులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులు వేగవంతం



బ్రహ్మం గారి మఠం సెప్టెంబర్ 14, ప్రభాతవార్త

బ్రహ్మం గారి మఠం మండల లోని రేకలకుంట పంచాయతీ చీకటివారిపల్లె నందు ఎమ్మెల్యే పుట్టాసుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు టీడీపీ మండల అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి సూచనలతో టీడీపీ మండల యువ నాయకులు కానాల మల్లిఖార్జున రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం సీసీ రోడ్ల నిర్మాణ పనులను వేగవంతంగా ప్రారంభించారు.దశాబ్దాలుగా తమ గ్రామంలో ఏ అభివృద్ధి పని జరగలేదని ఎమ్మెల్యే పుట్టాసుధాకర్ యాదవ్ చొరవతో తమ గ్రామం అభివృద్ధి చెందుతుండటంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## తప్పుడు కేసులు పెట్టడం అప్రజాస్వామ్యం

సిపిఐ రౌండ్ టేబుల్ సమావేశం నాయకులు వెల్లడి



మదనపల్లి సెప్టెంబర్ 14 ప్రభాతవార్త

జిల్లాలో గత కొద్ది రోజులుగా ప్రజా ఉద్యమాల పైన నిర్బంధాలు, ప్రజా ఉద్యమకారుల పైన అక్రమ కేసులు పెట్టడాన్ని వేతిరేకిస్తూ సిపిఐ మదనపల్లి పట్టణ సమితి ఆధ్వర్యంలో స్థానిక ఎస్టియు కార్యాలయంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో సిపిఐ, కాంగ్రెస్ పార్టీ, బహిజనసేన నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కృష్ణప్ప, కార్యవర్గ సభ్యులు సాంబ శివ, కాంగ్రెస్ పార్టీ నాయకులు రెడ్డి సాహెబ్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉన్నతాధికారులు ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం, రాజ్యాంగ విలువలు కాపాడడం కోసం పనిచేయాలి కానీ, పాలక ప్రభుత్వాల ప్రయోజనాల కోసం కాదన్నారు. ప్రభుత్వం అవలంబించే ప్రజా వ్యతిరేక విధానాల పైన, ప్రజా హక్కుల సాధన కోసం ప్రశ్నించే ప్రజా ఉద్యమకారులు గొంతు నొక్కడం ఉద్యమకారుల పైన అక్రమ కేసులు పెట్టడం ప్రజాస్వామిక చర్యలని అన్నారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కు ప్రజలకు ఉందని, ఆ హక్కును కాలరాసే హక్కు ఏ ఒక్కరికి లేదన్నారు. ప్రజా ఉద్యమాలపైన నిర్బంధాలు,"కేసులు పెట్టినంత మాత్రాన ప్రశ్న, పోరాటం రెండు ఆగవని" పోరాటానికి గల కారణాలను గుర్తించి, ఆ అంశాలను పరిష్కరిస్తే ప్రజా పోరాటాలు తగ్గుతాయే తప్ప నిర్బంధాలు చేసి, అక్రమ కేసులు పెట్టినంతమాత్రాన పోరాటం ఎప్పటికీ ఆగదన్నారు. ప్రభుత్వ అధికారులు ప్రజలకు అండగా, ప్రజల కోసం పనిచేయాలని, ప్రభుత్వాలకు కొమ్ము కాయకూడదని హితవపలికారు. ఉద్యమకారుల పైన నిర్బంధాలు, తప్పుడు కేసులు పెట్టడం వల్ల రాజ్యాంగం పైన, ప్రజాస్వామ్యం పైన ప్రజలకు విశ్వాసం సన్నగిల్లుతుందని అన్నారు. అధికారులే రాజ్యాంగానికి విరుద్ధంగా వ్యవహరిస్తే, సమాజం మరింత దిగజారిపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి కే మురళి, పట్టణ కార్యదర్శి మాధవ్ కుమార్, సిపిఐ నాయకులు తిరుమలప్ప, హరికృష్ణ ముబారక్ తదితరులు పాల్గొన్నారు.

## ఐకమత్యంతోనే సమాజంలో గౌరవం

ప్రొద్దుటూరు సెప్టెంబర్ 14 ప్రభాతవార్త

నానాటికి పెరుగుతున్న ఆధునికత సంప్రదాయ వృత్తికి తగ్గుతున్న విలువ మధ్యవర్తుల ఆధిపత్యం కుటుంబ పోషణ భారంగా మారుతున్న కార్పెంటర్ల అభ్యున్నతికి సమాజంలో తగిన స్థానం దక్కాలంటే మనందరం ఐకమత్యంతో మెలగాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రొద్దుటూరు కార్పెంటర్స్ యూనియన్ నాయకులు షేక్ చాంద్ బాషా వీరాంజనేయ చారి పేర్కొన్నారు. ఆదివారం ఉదయం గోపవరం పంచాయతీ పరిధిలోని దువ్వూరు బైపాస్ రోడ్డులో ఉన్న డోర్ డిజైనింగ్ వర్క్ షాప్ ఆవరణలో మండల పరిధిలోని కార్పెంటర్లతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గృహ నిర్మాణాలలో మధ్యవర్తులు ఆధిపత్యం పెరిగిపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు ఇతర రాష్ట్రాల నుంచి వలస వచ్చిన కూలీల మూలంగా మనందరికీ డిమాండ్ లేక జీవన భారం పెరిగిపోతోందని అన్నారు. శ్రమకు తగిన పారితోషకం రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు ఆధునికత పేరుతో యాంత్రిక పరమైన పనులు పెరిగి సంప్రదాయ వృత్తికి విలువలు తగ్గిపోతున్నాయని పేర్కొన్నారు గతంలో కుటుంబాల గౌరవం నిలపెట్టే కార్పెంటర్ వృత్తి నేటి పరిస్థితుల్లో కుటుంబ పోషణ భారంగా మారడం బాధాకరమన్నారు. ఈ సందర్భంగా కార్పెంటర్లు అంతా కలసి తమ సమస్యలను సమాజానికి తెలియజేయడానికి కరపత్రాన్ని విడుదల చేశారు. ఇప్పటినుండి అయినా కార్పెంటర్ లతా సంఘటితంగా ఏకమై తమ వృత్తిని కాపాడుకోవడంతోపాటు సమాజంలో శ్రమకు తగిన గౌరవం సాధించేందుకు అడుగులు వేసే దిశగా త్వరలో కార్పెంటర్ల అసోసియేషన్ ఏర్పాటు చేయనున్నట్లు వారు పేర్కొన్నారు అందులో ప్రతి ఒక్క కార్పెంటర్ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు శ్రీనివాసచారి ఉదయ్ కుమార్ ఆచారి తప్పెట నరసింహ తదితరులు పాల్గొన్నారు.




## శ్రీ కనుమ పోలేరమ్మ అమ్మవారి రథోత్సవం

బ్రహ్మం గారి మఠం సెప్టెంబర్ 14, ప్రభాతవార్త

ప్రముఖ పుణ్యక్షేత్రమైన జగద్గురు శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారికి నిప్పు తెచ్చిన శ్రీ కనుమ పోలేరమ్మ ఆలయం వద్ద ప్రతి ఆదివారం, శుక్రవారం, మంగ్లవారం రోజున శ్రీ అమ్మవారి గుడి చుట్టూ శ్రీ కనుమ పోలేరమ్మ అమ్మవారిని ఊరేగింపుగా రథోత్సవంను దేవాదాయ శాఖ కమిషనర్ రామ చంద్రమోహన్ ఆదేశాల మేరకు రథోత్సవాన్ని నిర్వహిస్తున్నామని మేనేజర్ ఈశ్వరయ్య చారి అన్నారు. శుక్రవారం ఉభయ దాతలైనా తోట్లపల్లి వాస్తవ్యులు రాజగోపాల్ రెడ్డి వారి ధర్మపత్ని హైమావతి మరియు వారి బంధువులు, భక్తుల మధ్య,రథోత్సవంను నిర్వహించాము,దేవాదాయ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకే మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి అమ్మవారి రథోత్సమును నిర్వహిస్తున్నమని ఈ అవకాశాన్ని భక్తులందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని శ్రీ కనుమ పోలేరమ్మ అమ్మవారి ఆశీస్సులు పొందగలరని వారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్ పూజారి, నాగ లింగచారి,సిబ్బంది చిన్న సుబ్బారాయుడు, భక్తులు తది తరులు పాల్గొన్ని రథోత్సవంను జయపదం చేశారు.



## పెరుగుతున్న గ్రామ సింహాలు స్వైర విహారం

రామసముద్రం సెప్టెంబర్ 14ప్రభాతవార్త

ఇంట్లో నుంచి బయటికి రావాలంటే భయపడుతున్న మండలంలోని ప్రజలు రోజురోజుకు పెరిగిపోతున్న కుక్కలు.ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోని అధికారులు. ఎందరో కుక్కలు దాడిలో గాయపడ్డారు.ఉదయం పూట పిల్లలను స్కూలుకు వదలాలంటే భయం ఒంటరిగా బయటికి రావాలంటే భయపడుతున్న మహిళలు. మండలంలో అనేకసార్లు ప్రజల మీద దాడి చేసిన కుక్కలు అయినప్పటికీ పట్టించుకోని అధికారులు.కనీసం దీనిపైన ప్రజాప్రతినిధులైన పట్టించుకుని అధికారుల ద్వారా ఈ కుక్కల బెడద నుంచి తమను రక్షించాలని కోరుతున్న మండలప్రజలు. ఇది ఇలాగే కొనసాగితే మండలంలో జనం కంటే కుక్కలు ఎక్కువ అవుతాయని వాపోతున్న జనం,ఇప్పటికైనా అధికారులు దీనిమీద స్పందించి చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్న మండల వాసులు.

## రోడ్డు ప్రమాదంలో అటెండర్ మృతి

కలికిరి, సెప్టెంబరు 14, ప్రభాతవార్త:


మృతి చెందిన హరినాథ్

కలికిరి–పీలేరు రోడ్డు మార్గంలోని చింతలవారిపల్లెలో జరిగిన రోడ్డు ప్రమాదంలో కలికిరి జేఎన్‌టీయూ అటెండర్ ఎం.హరినాథ్(47) దుర్మరణం చెందిన సంఘటన కలికిరిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. పత్తేగడ పంచాయతీ తిమ్మారెడ్డి గారి మాదిగపల్లికి చెందిన హరినాథ్ కలికిరి జేఎన్‌టీయూలో గత కొద్ది సంవత్సరాలుగా అటెండరుగా విధులు నిర్వహిస్తున్నాడు. అతను జేఎన్‌టీయూ ఆవరణలోని క్వార్టర్స్‌లో నివాసం ఉన్నాడు. ఆదివారం సాయంత్రం ద్విచక్ర వాహనంలో తన స్వగ్రామమైన తిమ్మారెడ్డిగారి మాదిగపల్లికి బయలుదేరాడు. చింతలవారిపల్లె సమీపంలో ప్రమాదం జరిగి బలమైన రక్తగాయాలతో పడి ఉన్నాడు. ఆ విషయాన్ని అదే గ్రామానికి చెందిన గ్రామస్థులు తెలుసుకొని అతన్ని వెంటనే ఆటోలో ప్రభుత్వాపత్రికి తీసుకొచ్చారు. హరినాథ్‌కు బలమైన రక్తగాయాలు తగిలి 2 చెవుల్లో నుంచి రక్తం రావడం జరిగింది. ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న వైద్యాధికారిణి ఆశాలత హరినాథ్‌కు చికిత్సలు నిర్వహించి బలమైన గాయాలు కావడంతో ఆసుపత్రికి తీసుకొచ్చే ముందే మృతి చెందినట్లు వైద్యాధికారిణి నిర్ధారించారు. సంఘటనా స్థలాన్ని ఏఎస్సై జోసస్, హెడ్‌కానిస్టేబుల్ రాజేంద్రప్రసాద్, మదనమోహన్‌రెడ్డి, కానిస్టేబుల్ వెంకటరమణలు సంఘటనా స్థలాన్ని పరిశీలించి ప్రమాదంపై ఆరా తీశారు. మృతుడు హరినాథ్ భార్య పార్వతి ఫిర్యాదు మేరకు హెడ్‌కానిస్టేబుల్ రాజేంద్రప్రసాద్ సీఐ అనిల్‌కుమార్ ఆదేశాలతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడుకు కుమారుడు కుమార్తె ఉన్నారు.

## నేడు సభాభవన్‌లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ

కడప కలెక్టరేట్, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఇప్పటికే ప్రారంభించిన మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించు కోవాలని డీఆర్వో విశ్వేశ్వర నాయుడు ఆదివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు.

## బాల్యవివాహాలపై అవగాహన




**సుండుపల్లి, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త :**
తిమ్మసముద్రం దేవాలయాలు, సుండుపల్లె టౌన్ పరిధిలో లోని చర్చి ల యందు మత గురువులకు, పూజారులుకు బాల్య వివాహ నిషేధచట్టం గురించి వివరించడం జరిగింది. ఈ సందర్భంగా సమతా ఎన్ జి. ఓ. అధ్యక్షులు ఆది నారాయణ రెడ్డి మాట్లాడుతూ చిన్న వయస్సు లో వివాహం చేయడం చట్ట రీత్యా నేరం అందుకు సహకరించిన వారి తల్లిదండ్రులపైన, పెద్దల పైన, చివరికి పురోహితుని పైన, రెండు సంవత్సరాలు జైలు శిక్ష లక్ష రూపాయలు జరిమానా విదిస్తారని, అందువల్ల ఆడవారికి 18సంవత్సరాలు, మగ వారికి 21 సంవత్సరాలు వివాహ వయసు ఉండాలని వివరించారు. అనంతరం సంస్థ కో ఆర్డినేటర్ ఉమశంకర్ రెడ్డి మాట్లాడుతూ బాలల ను బడిలో గాని, బయట ప్రదేశ్ లలో గానిహేళన చేయ రాదనీ, ఎటువంటి సమాచారం అయినా 1098 కు డయల్ చేసి పిర్యాదు చేసినట్లుయితే వారి వివరాలు గోప్యంగా ఉంచుతారని వివరించారు. అనంతరం పూజార్లుకు, చర్చి ల ఫాదర్లకు అవగాహన కల్పించి వారిచే ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఇందులో సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన కలెక్టర్‌ను కలిసిన సబ్ కలెక్టర్ భావన


కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న రాజంపేట సబ్ కలెక్టర్ భావన

**రాజంపేట,సెప్టెంబర్ 14, ప్రభాతవార్త**
అన్నమయ్య జిల్లా నూతన కలెక్టర్ నిశాంత్ కుమార్ ను రాజంపేట భావన మర్యాదపూర్వకంగా కలిశారు. రాయచోటి కలెక్టరేట్ కు ఆదివారం చేరుకున్న నూతన కలెక్టర్కు పుష్పగుచ్ఛంతో ఆమె స్వాగతం పలికారు. రాజంపేట డివిజన్ పరిస్థితులను నూతన కలెక్టర్కు వివరించారు. రాజంపేట సబ్ కలెక్టర్ పాటు మదనపల్లె సబ్ కలెక్టర్ కళ్యాణి కూడా నూతన కలెక్టర్ ను మర్యాద పూర్వంగా కలిశారు.

## వాహన మిత్రులకు దరఖాస్తుల స్వీకరణ

**బద్వేలు అర్బన్ ,సెప్టెంబర్ 14, ప్రభాత వార్త**




అక్టోబరు 1న విడుదల చేయు వాహన మిత్ర పథకం ద్వారా ఆర్థిక సహాయం అందించనున్న విషయం తెలిసిందే. ఈ మేరకు ఈ నెల 17 నుంచి వార్డు సచివాలయాల ద్వారా కొత్త దరఖాస్తుల స్వీకరించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎందుకు సంబంధించి నిబంధనలు వివరిస్తూ దరఖాస్తుదారు ఆటో రిక్షా, లైట్ మోటార్ వాహనాన్ని నడపడానికి చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్సు ఉండాలని,వాహనం ఏపీలో రిజిస్టర్ అయి ఉండాలి. మోటార్ క్యాబ్, మ్యాక్సీ క్యాబ్ల రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, ఫిట్నెస్ వంటి సర్టిఫికెట్లు ఉండాలన్నారు. ఆటో రిక్షా విషయంలో ఫిట్నెస్ సర్టిఫి కెట్ లేకపోయినా 2025-26 సంవత్సరానికి అనుమతిస్తారనీ. ఒక నెలలోపు ఆ సర్టిఫి కెట్ పొందాల్సి ఉంటుందన్నారు. దారిద్య్ర రేఖకు దిగువన (బీపీఎల్) ఉండాలి/రేషన్ కార్డు కలిగి ఉండాలనీ, దరఖాస్తుదారు లేదా కుటుంబ సభ్యులు ప్రభుత్వ ఉద్యోగి/ పెన్షనర్ గా ఉంటే అనర్హులన్నారు. అలాగే పారిశుద్ధ్య కార్మికుల కుటుంబాలకు మినహాయింపు ఉంటుందనీ, ఇంటి విద్యుత్తు వినియోగం నెలకు 300 యూనిట్ల కంటే తక్కువగా ఉండాలి. దరఖాస్తు తేదీకి ముందు 12 నెలల సగటు లెక్కిస్తారనీమాగాణి అయితే 3 ఎకరాలు, మెట్ట అయితే 10 ఎకరాల లోపు ఉండాలి. పట్టణ ప్రాంతాల్లో 1,000 చదరపు అడు గుల కంటే ఎక్కువ నివాస, వాణిజ్య నిర్మాణం ఉండకూడదనారు. తాజా మార్గదర్శకాలకు అనుగుణంగా 2023-24లో ఆర్థిక సహాయం పొందిన లబ్ధిదారుల వివరాలను గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా విశ్లేషిస్తారని తదితర సూచనలు చేశారు.

## కార్పోరేషన్ డైరెక్టర్లుగా రామక్రిష్ణాచారి, మైఫోర్స్ మహేష్

**మదనపల్లె, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త :**


రామక్రిష్ణాచారి, మైఫోర్స్ మహేష్

కార్పోరేషన్ డైరెక్టర్లుగా మదనపల్లెకు చెందిన టిడిపి, జనసేన పార్టీలకు చెందిన ఇద్దరిని వివిధ కార్పోరేషన్ డైరెక్టర్లుగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. టిడిపి సీనియర్ నాయకులు, కౌన్సిలర్ తులసీ భర్త, ఆర్‌కె జ్యువలరీ అధినేత రామక్రిష్ణాచారిని విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం, అభివృద్ధి కార్పోరేషన్‌కు డైరెక్టర్‌గా నియామకం చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అదే విధంగా జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మైఫోర్స్ మహేష్‌ను రాష్ట్ర ఇండస్ట్రీయల్ ఎన్‌ఫ్రాక్టచ్చర్ కార్పోరేషన్(ఏపిఐఐసి) డైరెక్టర్‌గా నియమించారు. ఈ సందర్భంగా వీరు విలేకర్లతో మాట్లాడుతూ తమకు ఈ పదవులు రావడం పట్ల మరింత బాధ్యతను పెంచిందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మంత్రి నారాలోకేష్, ఎమ్మెల్యే షాజహాన్‌బాషాలకు రామక్రిష్ణాచారి అభినందనలు తెలిపారు. డిప్యూటి సిఎం పవన్‌కళ్యాణ్, మంత్రి నాదేండ్ల మనోహర్‌కు మైఫోర్స్ మహేష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్పోరేషన్‌లలో ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

## వంతెనపై మట్టి తొలగింపు

వార్త ప్రభావం

**సిద్ధవటం సెప్టెంబర్ 14 ప్రభాతవార్త**
సిద్ధవటం హై లెవెల్ వంతెన పై మట్టి తొలగించాలని వార్త దినపత్రిక నందు వార్త ప్రచురితమైనది ఈ వార్తకు స్పందించిన సిద్ధవటం గ్రామ సర్పంచ్ భవనాసి నాగరాణి ఆధ్వర్యంలో మట్టి తొలగింపు కార్యక్రమం సర్పంచ్ ప్రతినిధి భవనాసి ఓబులయ్య జెసిపి మరియు డోజర్ లతో మట్టిని తొలగించినారు వాహనాల రాకపోకలకు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు పడకుండా హైవే వంతెనపై ఉన్నమట్టిని తొలగించినారు ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ప్రతినిధి ఓబులయ్య మాట్లాడుతూ వినాయకచవితి వేడుకల్లో భాగంగా హై లెవెల్ వంతెనపై ఒకవైపు మట్టిని పోసి గణనాధుని నిమజ్జనం నిర్వహించారు. నిమజ్జానికి ఏర్పాటుచేసిన మట్టిని వాహన రాకపోకలకు ఇబ్బందికరంగా ఉండడంతో ఆదివారము జెసిబి డోజర్ తో ప్రయాణికులకు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూర్తిగా తొలగింపు చేశామని అలాగే గ్రామంలో పలు రహదారులపై ఉన్న అపరిశుభ్రత తొలగింపు చేపడతామన్నారు ఈ కార్యక్రమంలో మందపల్లి వెంకటయ్య ఓబులేసు పాల్గొన్నారు.



## అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలి



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ నిశాంత్‌కుమార్


హాజరైన అధికారులు

**రాయచోటి, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త**
జిల్లాలోని అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం ఉదయం జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం పిజిఆర్ఎస్ హాల్లో జిల్లా అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్దేశించిన లక్ష్యాల సాధనకు ప్రో యాక్టివ్ గా పని చేయాలని, అన్ని శాఖలు సమన్వయంగా పనిచేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ వంటి సంక్షేమ పథకాల అమలులో లోపాలు లేకుండా చూసుకోవాలన్నారు. ఈనెల 15 మరియు 16వ తేదీలలో అమరావతిలో జరగబోయే కలెక్టర్ల సదస్సును ఉద్దేశించి మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాకు సంబంధించి అతి ముఖ్యమైన విషయాలపై వివిధ శాఖల జిల్లా అధికారులను పలు ప్రశ్నలు అడిగి వివరాలు తెలుసుకున్నారు. జిల్లా అధికారులు వారి శాఖలకు సంబంధించిన సమస్యలను ముందే గుర్తించి వాటిని పరిష్కరించాలన్నారు. నిర్దేశించిన లక్ష్యాలకు ప్రణాళికలు రూపొందించుకొని జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ సమీక్షలో జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, సబ్ కలెక్టర్లు భావన, కళ్యాణి డిఆర్ఓ మధుసూదనరావు, ఆర్డీవో శ్రీనివాస్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## వైకాపా పాలనలో కుంటుపడిన పట్టణాభివృద్ధి

### ఎమ్మెల్యే షాజహాన్‌బాషా


భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే

**మదనపల్లె, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త :**
గత వైకాపా ప్రభుత్వ పాలనలో మున్సిపాల్టిలో అభివృద్ధి కుంటుపడిందని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలిపారు. ఆదివారం మున్సిపాలిటి పరిధిలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు, సిఎం సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ఐదేళ్ళ వైసిపి పాలనలో సిఎఫ్ఎంఎస్ పేరుతో మున్సిపల్ నిధులను రాష్ట్ర ఖజానాకు మళ్ళించుకొని మున్సిపాలిటిల అభివృద్ధికి అడ్డుకట్ట వేశారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సిఎఫ్ఎంఎస్‌ను రద్దు చేసేందుకు చర్యలు చేపట్టారన్నారు. మున్సిపాలిటిలో అభివృద్దే ప్రధాన ధ్యేయంగా చేయడం జరుగుతుందన్నారు. అభివృద్ధి చేయడంలో తెలుగుదేశం పార్టీకే సాధ్యం అవుతుందన్నారు. ప్రజా అవసరాల మేరకు పట్టణంలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు శ్రీకారం చుట్టడం జరుగుతుందన్నారు. ఎస్‌బిఐ కాలనీలో మురుగునీటి కాలువల నిర్మాణానికి భూమిపూజ చేశారు. రామ్‌నగర్‌కాలనీలో సిమెంటు రోడ్డుతో పాటు ఇతర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు భూమిపూ జ చేశారు. శ్రీవారినగర్, వైఎస్ఆర్ కాలనీ, అమ్మచెరువుమిట్ట, సిరికల్చర్‌కాలనీ ప్రాంతాల్లో సిఎం సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. అనారోగ్యాలకు గురైన వారికి సిఎం సహాయనిధి చెక్కులు ఓవరం లాంటిదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ప్రమీళ, టిడిపి నాయకులు నాదేళ్ళ శివప్రసాద్, షంషీర్, రెడ్డిప్రసాద్, ఎర్రబల్లి వెంకటరమణారెడ్డి, కమలామర్రి క్రిష్ణ, కేశవ్, నాగమణి, రెడ్డిరాయల్, డ్యాన్స్ రెడ్డప్ప, మల్లికార్జుననాయుడు, చిప్పిలి గురునాథ్; చల్లపల్లి,జెసిబి మేణు, మధు, రఘుపతినాయుడు తదితరులు పాల్గొన్నారు.

## మహాసభ పోస్టర్స్ ఆవిష్కరణ




**ప్రొద్దుటూరు అర్బన్, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త :**
స్థానిక జిన్నా రోడ్డు ఎంపిజె ఆఫీసులో ఆదివారం ఎంపీజే రాయలసీమ ప్రాంతీయ మహాసభ పోస్టర్స్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీజే రాష్ట్ర అధ్యక్షులు అబ్దు రజాక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సలీం, రాయలసీమ ఇంచార్జి అయ్యూబ్ ఆవిష్కరించారు.అక్టోబర్ 11న జరిగే ప్రాంతీయ మహాసభకు ఎంపీజే సభ్యులు,శ్రేయోభిలాషులు, ఎంపీజేను బలపరిచే నాయకులు స్త్రీ, పురుషులు, రాజ్యాంగ ప్రేమికులు,కుల మతాలకు అతీతంగా అత్యధిక సంఖ్యలో పాల్గొని యంపీజే రాయలసీమ మహాసభను జయప్రదం చేయవలసిందిగా రాష్ట్ర బాధ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో కడప జిల్లా అధ్యక్షుడు జాకీర్ ఉమ్రి, పట్టణాధ్యక్షుడు హుస్సేన్ బాష,కార్యదర్శి రఫీ, ఇస్మాయిల్, ముక్తియార్,గౌస్ లాజం, షఫీ పాల్గొన్నారు.

## మౌనికకు బెస్ట్ హ్యాండ్ రైటింగ్ ట్రైనర్ అవార్డు




**ప్రొద్దుటూరు సెప్టెంబర్ 14 ప్రభాతవార్త**
ప్రొద్దుటూరు కు చెందిన గార్లపాటి మోనిక కు గుంటూరుకు చెందిన నెక్స్ జెన్ ఇంటర్నేషనల్ స్కూల్ మరియు ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పాన్ ఇండియా ఐకానిక్ బెస్ట్ హ్యాండ్ రైటింగ్ ట్రైనర్ అవార్డును ఆదివారం ప్రధానం చేశారు. ప్రొద్దుటూరు పట్టణంలో ప్రభుత్వ మరియు ప్రైవేటు స్కూల్స్ నందు పిల్లలకు చేతివ్రత మీద అవగాహన కల్పిస్తూ సులభతరంగా అర్థమయ్యేలా క్లాసులు నిర్వహిస్తున్న కారణంగా ఆమె ప్రతిభను గుర్తించి ఈ అవార్డుకు ఎంపిక చేశారు ఈ అవార్డు గ్రహీతలు దేశవ్యాప్తంగా కొంతమందికే దక్కడం విశేషం మోనిక కొన్ని వేల మంది విద్యార్థులకు చేతిరాత అందంగా రాసేలా తీర్చిదిద్దారని ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు తోటి ఉపాధ్యాయులు ఆమెను అభినందించారు.

## మిలాదున్ నబి సందర్భంగా పేదలకు అన్నదానం

**కడప కార్పొరేషన్ సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:**
ప్రపంచ వాళికి శాంతి సందేశం ఇచ్చి మానవులందరు ఒక్కేటే అని చాటి చెప్పిన ప్రవక్త మిలాద్ (జన్మదిన) సందర్భంగా గల్ఫ్ ఎన్ఆర్ఐ లు ఆదివారం కడప సాయిబాబా థియటర్ దగ్గర ఉన్న ఆడైగరాః వీధిలో బార్మి అన్నదానం చేయడం అభినందనీయమని మాజీ ఉప ముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ బాషా, కడప మేయర్ కె. సురేష్ బాబు, వైసిపి నార్త్ జోన్ అధ్యక్షులు బి హెచ్. ఇలియాజ్ అన్నారు. గత 30 సంవత్సరాలుగా అన్నదానం చేయడం గొప్ప విషయం అన్నారు. ఈ కార్యక్రమములో ఎన్ఆర్ఐ సభ్యులు షేక్ గయాజ్, బాబు భాయి, షేక్ ఉస్మాన్, షౌకత్, జి. ప్రవీణ్ కుమార్ రెడ్డి, అబ్దుల్ రౌఫ్, ఫైరోజ్, స్థానిక కార్పొరేటర్ షేక్ రఫీ, కార్పొరేటర్లు షంషీర్, బసవ రాజు, అజ్మతుల్లా, రాష్ట్ర మైనారిటీ ప్రధాన కార్యదర్శి అలీ అక్బర్, స్థానికులు షేక్. అన్వర్, అలీమ్, జలీల్, రియాజ్, అప్సర్, ఇమ్రాన్ పాల్గొన్నారు.



## అంగరంగ వైభవంగా పోలేరమ్మ త్రిశూల ప్రతిష్ట మహోత్సవం

### బోనాలతో భారీగా తరలివచ్చిన మహిళలు... కనులవిందుగా అమ్మవారి గ్రామోత్సవం


నృత్యాలు చేస్తూ సంబరాలు చేసుకుంటు న్న భక్తులు


బోనాలతో భారీగా తరలివచ్చిన మహిళలు

**పులివెందుల,సెప్టెంబరు 14, ప్రభాత వార్త:**
పులివెందులలో పట్టణంలో బోగ్గుపల్లి రోడ్డు లోని పోలేరమ్మ తల్లి దేవస్థానం నందు త్రిశూల ప్రతిష్టాపన మహోత్సవం ఆదివారం అంగరంగ వైభవంగా జరిగింది. త్రిశూల ప్రతిష్ఠ సందర్భంగా గ్రామదేవతలకు పట్టు వస్త్రాలు చీరే సారె లను బోనాలను మేల వాయిద్యాల మధ్య కొంగనపల్లె కుటుంబ సభ్యులు సాంప్రదాయ పద్ధతిలో అమ్మవారికి తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా అంకాలమ్మ దేవస్థానంలో త్రిశూలం నకు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం పోలేరమ్మ తల్లినీ కనుల విందుగా గ్రామోత్సవం నిర్వహించారు. అమ్మవారీ గ్రామోత్సవం వెంట వందలాది మహిళా భక్తులు బోనాలు ఎత్తుకొని పోలేరమ్మ గుడి వరకు తరలివచ్చారు.అనంతరం బంగారం గళ్ళ వద్ద ఉన్న పెద్దమ్మ తల్లికి నడీది గంగమ్మ , పోలేరమ్మ తల్లికి రోటరీపురం లోని అనంతపుర గంగమ్మ లకు భక్తులు బోనాలు అందించి కాయ కర్పూరాలు సమర్పించారు.పులివెందులలో 5వేల సంవ త్సరాల క్రితం కొలువైన గ్రామదేవత పోలేరమ్మ గుడి వద్ద త్రిశూల ప్రతిష్ఠకు భక్తులు తండోప తండాలుగా తరలీ రావడంతో గ్రామోత్సవం జనసంద్రంగా మారింది.మేళా డప్పు వాయిద్యాల మధ్య నృత్యాలు చేస్తూ సంబరాలు చేసుకున్నారు. ప్రతిష్ఠ సందర్భంగా గ్రామదేవత లందరిని ప్రత్యేకంగా ఆలకించారు.భక్తులు అందరూ అమ్మవారి నిదర్శనం చేసుకుని ఆమె కృప పొందారు.

**ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొన్న రాజకీయ ప్రముఖులు**
పోలేరమ్మ త్రిశూల ప్రతిష్ఠ మహోత్సవం వేడుకల్లో టీడీపీ జడ్పీటీసీ లతా రెడ్డి, శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి సతీమణి ఎమ్మెల్సీ సతీమణి ఉమాదేవి, తొండూరు మండల ఇంచార్జ్ వైసిపి నాయకులు మదన్ మోహన్ రెడ్డిలు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**దాతల సహకారంతో అన్న ప్రసాద పంపిణీ విజయవంతం**
పోలేరమ్మ తల్లి త్రిశూల ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమం సంద ర్భంగా తంలి వచ్చే భక్తులకు దాతల సహాయంతో మాంస అన్నదాన ప్రసాద పంపిణీ కార్యక్రమం విజయవంతం అయింది. అమ్మవారి ప్రసాదం కోసం పట్టణంలోని భక్తులు , చుట్టూ ప్రక్కల గ్రామాల నుంచి దాదాపు ఏడు వేల మంది పైగా తరలివచ్చారు. ఈ కార్యక్రమం లో హిందూ జేఏసీ నాయకులు శశి భూషణ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాసులు, అంగడి నాగేంద్ర, భాను ప్రకాష్, కడియాల లక్ష్మీనారాయణ, ప్రసాదు, రాజశేఖర్, సోమేశ్వర్ రెడ్డి, కుళ్ళయప్ప, టైలర్ శివారెడ్డి, రవిశంకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలి

### ఎమ్మెల్యే నంధ్యాల వరదరాజులరెడ్డి కి వినతి



**ప్రొద్దుటూరు అర్బన్, సెప్టెంబర్ 14 ప్రభాత వార్త:**
ఉద్యోగ,ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పొద్దుటూరు శాసనసభ్యులు నంద్యాల వరదరాజుల రెడ్డిని ఆదివారం ఆయన కార్యాలయంలో కలిసి ఎపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్యాంసుందర్ రెడ్డి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్యాం సుందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు సంబందించి 12వ వేతనసవరణ సంఘం పిఆర్సీ ని వెంటనే నియమించాలని, పెండింగ్ లో వున్న నాలుగు విడతల డిఎలను వెంటనే ప్రకటించాలని,30 శాతము మధ్యంతర బృతిని చెల్లించాలని,అన్ని రకాల బకాయిలను వెంటనే చెల్లించాలని, సిపియస్ విధానాన్ని రద్దుచేసి ,పాతపెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని,మెమో 57 ప్రకారం 2003 డియస్సీ ఉపాధ్యాయులకు పాతపెన్షన్ విధానాన్ని వర్తింపచేయాలని,టీచర్లను బోధనేతర పనులనుంచి మినహాయించాలని కోరుతూ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికీ తీసుకుపోవాలని వినతిపత్రం సమర్పించామన్నారు. ఎమ్మెల్యే నంధ్యాల వరదరాజులరెడ్డి మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి,విద్యాశాఖ మంత్రి దృష్టికి తీసుకొని పోయి పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తామని చెప్పారన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వజిల్లాప్రధానకార్యదర్శి క్రిష్ణారెడ్డి,జిల్లాకార్యదర్శి రమేష్ రెడ్డి, పట్టణశాఖఅధ్యక్షుడు ఈశ్వరరెడ్డి,ప్రొద్దుటూరు మండల అధ్యక్షుడు సుబ్బారెడ్డి, రాజుపాళెం మండల అధ్యక్ష,కార్యదర్సులు నరసింహకుమార్, రామదస్తగిరిరెడ్డి, జిల్లాకౌన్సిలర్లు సుబ్బయ్య, జాన్ సురేష్, నారాయణరెడ్డీ, రమణారెడ్డి, గురివిరెడ్డి పాల్గొన్నారు.

## కేంద్రం ఏపీకి సహకారాలు అందిస్తుంది..

**కడప కార్పొరేషన్, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:**
బిజెపిని గ్రామగ్రామానికి విస్తరించడమే లక్ష్యమని కడప జిల్లా బిజెపి అధ్యక్షుడు జంగిటి వెంకటసుబ్బారెడ్డి, బిజెపి నాయకులు బీరం సుబ్బారెడ్డి అన్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్.మాధవ్ చేపట్టిన సారథ్యం యాత్ర ముగింపు బహిరంగ సభ ఆదివారం విశాఖపట్నంలో జరిగింది. ముఖ్య అతిథిగా బిజెపి జాతీయ అధ్యక్షులు జెపి.నడ్డ, కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమం, ఎరువులు, రసాయనాల శాఖల మంత్రి భూపతి రాజు శ్రీనివాసులు వర్మ, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ తో పాటుగా బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు వేలదిగా తరలి వచ్చారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకారాలను వివరించారు.



### ఎన్సిసిబి ప్రాధాన్యత ఆధారంగా

## మెడికల్ సీట్లు కేటాయించాలి.




**చిట్వేలి, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:**
ఎన్సిసిబి సర్టిఫికెట్ ఆధారంగా మెడికల్ సీట్లు కేటాయించాలని సిఐటియు అన్నమయ్య జిల్లా అధ్యక్షులు సిహెచ్ చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. ఆదివారం తాను మాట్లాడుతూ ప్రాధాన్యత లేని ఎన్సిసి ఏ సర్టిఫికెట్ ఆధారం కల్పిస్తూ 44 జీవో విడుదల చేయడం అన్యాయమన్నారు. కొత్త విధానాన్ని తక్షణమే ఉపసంహరించి, పాత విధానాన్ని మెడికల్ సీట్ల కేటాయింపులో అమలుపరచాలని ధ్వజమెత్తారు. పదో తరగతి ఎన్సిసి విద్యార్థులకు కేటాయించేది ఏకేటగిరి సర్టిఫికెట్ అని, ఇంటర్మీడియట్ ఎన్సిసి విద్యార్థులకు కేటాయించేది ఎన్సిసిబి సర్టిఫికెట్ అన్నారు. ఎన్సిసిబి వారికి ఒక శాతం సీట్లు కేటాయింపు యధావిధిగా అమలుపరచాలని తెలిపారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అర్హత తక్కువ ఉన్న ఎన్సిసిప కేటగిరి వారికి మెడికల్ సీట్లు కేటాయించడం అన్యాయమన్నారు. ప్రస్తుతం జనరల్ కేటగిరిలో 30 సీట్లు వస్తాయన్నారు. కూటమి ప్రభుత్వం కొత్తగా మంజూరైన వైద్య కళాశాలల నిర్మాణాన్ని, నిర్వహణను ప్రభుత్వం ఆధ్వర్యంలోనే చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. వైద్య విద్యను అభ్యసించే విద్యార్థుల అవసరాలకు తగినట్లుగా వైద్య కళాశాలల్లో సీట్లు పెంచేందుకు జాతీయ వైద్య మండలిపై ఒత్తిడి పెంచి సీట్లు తేవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం కొత్తగా మంజూరు చేసిన వైద్య కళాశాలలను పిపిపి విధానంలో చేపట్టేందుకు ప్రభుత్వం ప్రతిపాదనలు సిద్ధం చేసిందన్నారు.ఈచర్యను సీఐటీయూ తీవ్రంగా వ్యతిరేకిస్తోందన్నారు.వైద్య కళాశాలల ప్రైవేటీకరణను ముక్తకంఠంతో ప్రజలు వ్యతిరేకిస్తున్నారని తెలిపారు. వైద్య విద్యను ప్రైవేటీకరించడం వల్ల పేదల వర్గాలకు చెందిన విద్యార్థులకు వైద్య విద్య అందని ద్రాక్షగా మిగిలిపోతుందన్నారు. ప్రైవేటు సంస్థలకు ప్రభుత్వ వైద్య కళాశాలల నియంత్రణను అప్పగించడం వల్ల ఫీజులు అధికమవడం, జవాబుదారీతనం తగ్గడం, సేవ కంటే ఆదాయానికే ప్రాధాన్యత ఇవ్వడంతో పేద విద్యార్థులకు విద్య,రోగులకు వైద్యం అందుబాటులో ఉండవని స్పష్టం చేశారు.ఈ విలేకరుల సమావేశంలో సీఐటీయూ మండల కార్యదర్శి పి.జాన్ ప్రసాద్. కోశాధికారి, కరతోటి హరి నారాయణలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్యశాలను ప్రైవేటు పరం చేయడం సరికాదు

**కడప కార్పొరేషన్ సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:**
విద్య, వైద్యం పేదలకు దూరం చేయాలని చూస్తే సహించేది లేదని వైసిపి కడప జిల్లా అధ్యక్షులు పి. రవీంద్రనాథ్ రెడ్డి, మాజీ డిప్యూటీ సీఎం ఎస్. బి. అంజాద్ బాషా, కడప నగర మేయర్ కె.సురేష్ బాబు అన్నారు. ఆదివారం కడప రిమ్స్ సూపర్ స్పెషలిటీ, కాన్సర్, మెంటల్ వైద్యశాలలను పరిశీలించిన అనంతరం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. జగన్ పాలనలో కోట్లకు రూపాయలు వ్యయంతో వైద్యశాలలను నిర్మిస్తే.. వాటిని ప్రయివేట్ పరం చేస్తుందని టిడిపి ప్రభుత్వంపై ఆరోపించారు.సూపర్ స్పెషలిటీ వైద్యశాలకు వైఎస్ పేరు తొలగించారు. అయిదు మెడికల్ కాలేజీ లు పూర్తి అయినా వాటిని వాడుకలోకి తీసురాకపోగా సీట్లు వద్దని చెప్పి వెనక్కి పంపారని విమర్శించారు. ప్రజా ఆస్తులను కాపాడాల్సిన బాధ్యత పాలక ప్రభుత్వంపై ఉందన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు పులి సునీల్ కుమార్, నిత్యానంద రెడ్డి, మల్లికార్జున కిరణ్, మల్లీ, షఫీ, దాసరి శివ, పాకా సురేష్, డా.నాగార్జున రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, ఇలియాజ్, వి.రామకృష్ణారెడ్డి, ఆదిత్య, బసవరాజు, బాబు, శివ కోటిరెడ్డి, జయ చంద్రారెడ్డి, టిపి వెంకటసుబ్బమ్మ పాల్గొన్నారు.



## శిల్పరామంలోలో అలరించిన శాస్త్రీయ నృత్యాలు

**కడప కార్పొరేషన్ సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:**
ఆహ్లాదకరమైన వాతావరణంలో చల్లని గాలి వేళలో పాలకొండల దగ్గర ఉన్న కడప శిల్పారామంలో సాంస్కృతిక కళావేదిక పైన పద్మాకర్ వారి సహకారంతో ఆదివారం కడప విజిల్ డాన్స్ విద్యార్థుల శాస్త్రీయ నృత్యాలు పల్లె జానపదాలు, సినీ నృత్యాలతో ప్రేక్షకును అల్లరించినాయి. రామ్మా చిలకమ్మా, రాను బొంబాయికి రాను, గొబ్బియాలో వంటి పాటలకు చిన్నారులు నృత్యాలు చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలను శిల్పారామం పరిపాలన అధికారి ఎస్.కృష్ణ ప్రసాద్ పర్యవేక్షి ంచారు.

